పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# 12. యూసుఫ్ సూరా పరిచయం

సూరె యూసుఫ్ మక్కాలో అవతరించింది. ఇందులో 111 వాక్యాలు, 12 రుకూలు ఉన్నాయి. ఇందులోని చాలా వాక్యాల్లో యూసుఫ్ (అ) ప్రస్తావన ఉంది. అందువల్లే దీనికి సూరె యూసుఫ్ అనే పేరు పెట్టబడింది. ఈ సూరా మక్కీ సూరా అనే విషయంలో వ్యాఖ్యాతల మధ్య ఏకాభిప్రాయం ఉంది. దీన్ని సూరె హూద్ చివరి భాగం అని కూడ అంటారు. హూద్ సూరాలో ఏడుగురు ప్రవక్తల, వారి జాతుల గాధలు ఉన్నాయి. ఆ తర్వాత యూసుఫ్ (అ) గాధను వివరంగా ప్రస్తావించటం జరిగింది.

ఇబ్రాహీమ్ (అ) తన కొడుకు ఇస్హాఖ్ని కన్ఆన్ (పాలస్తీనా)లో స్థిరపరిచారు. ఇస్హాఖ్ ఒక ప్రవక్తగా ఉండేవారు. ఈయన కుమారులైన యాఖూబ్ను కూడా అల్లాహ్ తన ప్రవక్తగా నియమించాడు. ఈయనకు 12 మంది సంతానం ఉండేవారు. వీరి నుండే ఇస్రాయీల్ వంశం ప్రారంభమయింది. యూసుఫ్ మరియు బిన్ యామీన్ అందరికంటే చిన్నవారు. ఇతర భార్యల ద్వారా ఈ వంశం, పాలస్తీనా ప్రాంతమయిన హిబ్రూన్లో ఉండేవారు. వీరికాలం క్రీస్తు పూర్వం 1800 సం.లు ప్రాచీనమైనది.

ఖురైషు నాయకులకు – ముహమ్మద్ (స) మధ్య జరుగుతున్న తతంగం అంతా యూసుఫ్ (అ) మరియు వారి సోదరుల మధ్య జరిగిన గాధలా ఉందని సూచించడం జరిగింది. వారు యూసుఫ్తో ప్రవర్తించిన విధంగానే మీరూ ఈనాడు ప్రవక్త (స) తో ప్రవర్తిస్తున్నారని, వారికి జరిగిన విధంగానే మీకూ జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఎందుకంటే యూసుఫ్ గాధలో ఆలోచించేవారి కొరకు అనేక గొప్ప సూచనలు ఉన్నాయి. యూసుఫ్ (అ) కు వ్యతిరేకంగా ఆయన సోదరులు కుట్ర పన్నినట్లు ముహమ్మద్ (స)కు వ్యతిరేకంగా మక్కా నాయకులు హత్యాప్రయత్నం చేసారు. ఏ దారీ లేక వారినుండి తప్పించుకోవటానికి మక్కా నుండి దూరం కావలసి వచ్చింది. కాని ఆ తరువాత వారికి వ్యతిరేకంగా ప్రవక్త (స)కు వారిపై సర్వాధికారాలు లభించాయి. అయితే యూసుఫ్ (అ) ప్రవర్తించినట్లే మహాప్రవక్త (స) కూడా ప్రవర్తించారు. యూసుఫ్ (అ) ప్రతీకారం తీర్చుకునే శక్తి ఉండి కూడా తన సోదరులను క్షమించారు. మహాప్రవక్త (స)కూడా మక్కాను జయించిన తరువాత తనను విశ్వాసులను అష్టకష్టాలపాలు చేసిన ఖురైషు నాయకులపై ప్రతీకారం తీర్చుకునే బదులు వారిని క్షమించివేశారు.

అయితే ఇందులో ఒక గొప్ప గుణపాఠం ఉంది. ఒక విశ్వాసి తన సద్గుణాల ద్వారా, తన నైతికతల ద్వారా ఒక దేశాన్ని జయించగలడు.

# 12. యూసుఫ్

**ఆయత్‌లు : 111** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన
అల్లాహ్ పేరుతో

(1) అలిఫ్ లామ్ రా, ఇవి స్పష్టంగా ప్రకటించే గ్రంథంలోని వాక్యాలు. (2) మేము దానిని ఖురానుగా అరబీ భాషలో అవతరింపజేసాము. మీరు దానిని స్పష్టంగా అర్థం చేసుకోవాలని. (3) (ఓ ప్రవక్తా!) మేము ఈ ఖురానును వహీ ద్వారా నీ వద్దకు పంపి అత్యుత్తమమైన రీతిలో యదార్థ సంఘటనలను నీకు వివరిస్తున్నాము. ఇంతకు ముందు నీకు ఇవి ఎంతమాత్రం తెలియవు.

(4) యూసుఫ్ తన తండ్రితో "తండ్రీ – నేను కలలో పదకొండు నక్షత్రాలనూ, సూర్యుణ్ణి, చంద్రుణ్ణి చూశాను. అవి నా ముందు సాష్టాంగపడ్డాయి" అని అన్నప్పుడు, (5) అతని తండ్రి ఇలా అన్నాడు : "కుమారా! నీ స్వప్నాన్ని గురించి నువ్వు నీ సోదరులకు చెప్పకు. ఎందుకంటే వారు నీకు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతారు. వాస్తవంగా షైతాను మానవునికి బద్ధశత్రువు. (6) ఆ విధంగానే జరుగుతుంది నీ ప్రభువు నిన్ను ఎన్నుకుంటాడు. నీకు విషయాల పరమార్థాలను నేర్పుతాడు. నీకూ యాఖూబ్ సంతానానికి తన అనుగ్రహాన్ని పూర్తిగా ప్రసాదిస్తాడు. ఇంతకు ముందు ఆయన నీ పెద్దలైన ఇబ్రాహీముకు, ఇస్‌హాఖ్‌కూ, పూర్తిగా ప్రసాదించి నట్లు. నిస్సందేహంగా నీ ప్రభువు సర్వజ్ఞుడు, వివేకవంతుడూను."

(7) యదార్థంగా యూసుఫ్, అతని సోదరుల గాథలో ప్రశ్నించే వారికి గొప్ప సూచనలు ఉన్నాయి.

آيَاتُهَا 111 سُورَةُ يُوسُفَ مَكِّيَّةٌ 12 رُكُوعَاتُهَا 12

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓرٰ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ﴿1﴾
اِنَّآ اَنْزَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿2﴾
نَحْنُ نَقُصُّ عَلَيْكَ اَحْسَنَ الْقَصَصِ بِمَآ
اَوْحَيْنَآ اِلَيْكَ هٰذَا الْقُرْاٰنَ وَاِنْ كُنْتَ مِنْ
قَبْلِهٖ لَمِنَ الْغٰفِلِيْنَ ﴿3﴾
اِذْ قَالَ يُوْسُفُ لِاَبِيْهِ يٰٓاَبَتِ اِنِّيْ رَاَيْتُ اَحَدَ
عَشَرَ كَوْكَبًا وَّالشَّمْسَ وَالْقَمَرَ رَاَيْتُهُمْ لِيْ
سٰجِدِيْنَ ﴿4﴾
قَالَ يٰبُنَيَّ لَا تَقْصُصْ رُءْيَاكَ عَلٰٓى اِخْوَتِكَ
فَيَكِيْدُوْا لَكَ كَيْدًا ۭ اِنَّ الشَّيْطٰنَ لِلْاِنْسَانِ
عَدُوٌّ مُّبِيْنٌ ﴿5﴾
وَكَذٰلِكَ يَجْتَبِيْكَ رَبُّكَ وَيُعَلِّمُكَ مِنْ تَاْوِيْلِ
الْاَحَادِيْثِ وَيُتِمُّ نِعْمَتَهٗ عَلَيْكَ وَعَلٰٓى اٰلِ
يَعْقُوْبَ كَمَآ اَتَمَّهَا عَلٰٓى اَبَوَيْكَ مِنْ قَبْلُ
اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ ۭ اِنَّ رَبَّكَ عَلِيْمٌ حَكِيْمٌ ﴿6﴾ ع 1 6 11
لَقَدْ كَانَ فِيْ يُوْسُفَ وَاِخْوَتِهٖٓ اٰيٰتٌ
لِّلسَّاۗىِٕلِيْنَ ﴿7﴾

إِذْ قَالُوا لَيُوسُفُ وَأَخُوهُ أَحَبُّ إِلَىٰ أَبِينَا مِنَّا وَنَحْنُ عُصْبَةٌ ۖ إِنَّ أَبَانَا لَفِي ضَلَالٍ مُّبِينٍ ﴿8﴾

اقْتُلُوا يُوسُفَ أَوِ اطْرَحُوهُ أَرْضًا يَخْلُ لَكُمْ وَجْهُ أَبِيكُمْ وَتَكُونُوا مِن بَعْدِهِ قَوْمًا صَالِحِينَ ﴿9﴾

قَالَ قَائِلٌ مِّنْهُمْ لَا تَقْتُلُوا يُوسُفَ وَأَلْقُوهُ فِي غَيَابَتِ الْجُبِّ يَلْتَقِطْهُ بَعْضُ السَّيَّارَةِ إِن كُنتُمْ فَاعِلِينَ ﴿10﴾

قَالُوا يَا أَبَانَا مَا لَكَ لَا تَأْمَنَّا عَلَىٰ يُوسُفَ وَإِنَّا لَهُ لَنَاصِحُونَ ﴿11﴾

أَرْسِلْهُ مَعَنَا غَدًا يَرْتَعْ وَيَلْعَبْ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ﴿12﴾

قَالَ إِنِّي لَيَحْزُنُنِي أَن تَذْهَبُوا بِهِ وَأَخَافُ أَن يَأْكُلَهُ الذِّئْبُ وَأَنتُمْ عَنْهُ غَافِلُونَ ﴿13﴾

قَالُوا لَئِنْ أَكَلَهُ الذِّئْبُ وَنَحْنُ عُصْبَةٌ إِنَّا إِذًا لَّخَاسِرُونَ ﴿14﴾

فَلَمَّا ذَهَبُوا بِهِ وَأَجْمَعُوا أَن يَجْعَلُوهُ فِي غَيَابَتِ الْجُبِّ ۚ وَأَوْحَيْنَا إِلَيْهِ لَتُنَبِّئَنَّهُم بِأَمْرِهِمْ هَٰذَا وَهُمْ لَا يَشْعُرُونَ ﴿15﴾

(8) అతని సోదరులు పరస్పరం ఇలా చెప్పుకున్నారు: "వాస్తవంగా మనం ప్రాబల్యం గల వారమైనప్పటికీ యూసుఫ్, అతని సోదరుడూ, ఇద్దరూ మన తండ్రికి మనందరికంటే ఎక్కువ ఇష్టం. నిజంగానే మన తండ్రికి పూర్తిగా మతి చలించింది. (9) యూసుఫ్‌ను చంపెయ్యండి లేదా అతణ్ణి ఎక్కడైనా పారవెయ్యండి, మీ తండ్రి ప్రేమ కేవలం మీకే దక్కేందుకు. అయితే ఇది చేసిన తరువాత మాత్రం సజ్జనుల్లా ఉండాలి." (10) అప్పుడు వారిలో ఒకడు ఇలా అన్నాడు – "యూసుఫ్‌ను చంపకండి. అతన్ని ఏదైనా చెయ్యాలనే ఉంటే అతన్ని ఒక చీకటి బావిలో పడవెయ్యండి. బాటసారుల బృందమేదైనా అతన్ని తీసుకుపోతుంది. (11) ఇలా అన్నారు – "తండ్రీ! మీరు యూసుఫ్ విషయంలో మమ్మల్ని నమ్మరెందుకు? నిస్సందేహంగా మేము అతని శ్రేయోభిలాషులం.

(12) అతన్ని రేపు మాతో పంపండి. తింటాడు, ఆడుకుంటాడు, అతన్ని కాపాడటానికి తప్పకుండా మేమున్నాము. (13) తండ్రి ఇలా అన్నాడు : "మీరు అతన్ని తీసుకుపోతే నాకు బాధ కలుగుతుంది. మీరు ఏమరుపాటులో ఉన్నప్పుడు ఏదైనా తోడేలు అతన్ని తినివేస్తుందేమో అని నేను భయపడుతున్నాను."

(14) వారు ఇలా సమాధానం ఇచ్చారు : "మేమింతమందిమి వెంట ఉండి కూడా అతన్ని తోడేలు తినివేస్తే మేము పనికిరానివాళ్ళం అవుతాము." (15) వారు అతన్ని తీసుకువెళ్ళి ఒక అంధకార బావిలో పడవేద్దామని తీర్మానించు కున్నప్పుడు, మేము యూసుఫ్‌కు వహీ ద్వారా ఇలా తెలిపాము, "నీవు వారికి వారు చేసిన ఈ చేష్టను ఎత్తిచూపే సమయం వస్తుంది. అప్పుడు వారు ఏమాత్రం గుర్తుపట్టే స్థితిలో ఉండరు."

(16) సాయంత్రం వారు ఏడుస్తూ తమ తండ్రి వద్దకు వచ్చారు. (17) ఇలా అన్నారు – "తండ్రీ! మేము పరుగు పందెంలో మునిగిపోయాము. యూసుఫ్‌ను మా సామానుల వద్ద వదలిపెట్టాము. అంతలోనే తోడేలు వచ్చి అతన్ని తినివేసింది. మేము సత్యం పలుకుతున్నా మీరు మా మాటలను నమ్మరు." (18) వారు యూసుఫ్ చొక్కాకు అసత్యపు రక్తం పూసి తీసుకువచ్చారు. వారి తండ్రి ఇలా అన్నాడు – "మీ మనస్సులు మీచేత ఒక ఘోరకార్యాన్ని చాలా తేలిగ్గా చేయించాయి. సరే, సహనం వహిస్తాను. మీరు కల్పిస్తున్న విషయంలో అల్లాహ్‌నే సహాయం కొరకు అర్థించాలి. (19) అటువైపునకు ఒక బాటసారుల బృందం వచ్చింది. వారు నీళ్ళు త్రాపించే తమ నౌకరును పంపారు. ఆ నౌకరు చేదను బావిలోకి వదిలాడు. వెంటనే "శుభవార్త! ఇక్కడ ఒక బాలుడు ఉన్నాడు" అని కేక వేసాడు. వారు అతన్ని వ్యాపార సరుకుగా భావించి దాచుకున్నారు. వాస్తవానికి వారు చేస్తూ ఉన్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. (20) చివరకు వారు స్వల్ప ధరయిన కొన్ని దిర్హములకు అమ్మివేసారు. వారు అతని ధర విషయంలో అంతకన్నా ఎక్కువ ఆశించలేదు. (21) అతన్ని కొన్న ఈజిప్టు వ్యక్తి తన భార్యతో ఇలా అన్నాడు – "ఇతన్ని బాగా చూసుకో. ఇతను మనకు లాభదాయకం కావచ్చు. లేదా మనం ఇతన్ని కొడుకుగా చేసుకోవచ్చు." ఈ విధంగా మేము యూసుఫ్‌కు ఆ భూభాగంపై స్థిరపడే అవకాశాన్ని కల్పించాము. అంతేకాదు, అతనికి విషయాల లోతుల్లోకి పోయే జ్ఞానాన్నీ బోధించాము. అల్లాహ్ తన పనిని చేసి తీరుతాడు. కాని చాలా మందికి ఈ విషయం తెలియదు. (22) అతడు తన యుక్త వయస్సుకు చేరుకున్నప్పుడు మేము అతనికి నిర్ణయశక్తినీ, జ్ఞానాన్ని ప్రసాదించాము. మేము సజ్జనులను ఇలాగే కటాక్షిస్తాము.

وَجَآءُوٓا۟ أَبَاهُمْ عِشَآءً يَبْكُونَ ﴿16﴾

قَالُوا۟ يَٰٓأَبَانَآ إِنَّا ذَهَبْنَا نَسْتَبِقُ وَتَرَكْنَا يُوسُفَ
عِندَ مَتَٰعِنَا فَأَكَلَهُ ٱلذِّئْبُ ۖ وَمَآ أَنتَ بِمُؤْمِنٍ
لَّنَا وَلَوْ كُنَّا صَٰدِقِينَ ﴿17﴾

وَجَآءُو عَلَىٰ قَمِيصِهِۦ بِدَمٍ كَذِبٍ ۚ قَالَ بَلْ
سَوَّلَتْ لَكُمْ أَنفُسُكُمْ أَمْرًا ۖ فَصَبْرٌ جَمِيلٌ ۖ
وَٱللَّهُ ٱلْمُسْتَعَانُ عَلَىٰ مَا تَصِفُونَ ﴿18﴾

وَجَآءَتْ سَيَّارَةٌ فَأَرْسَلُوا۟ وَارِدَهُمْ فَأَدْلَىٰ
دَلْوَهُۥ ۖ قَالَ يَٰبُشْرَىٰ هَٰذَا غُلَٰمٌ ۚ وَأَسَرُّوهُ
بِضَٰعَةً ۚ وَٱللَّهُ عَلِيمٌۢ بِمَا يَعْمَلُونَ ﴿19﴾

وَشَرَوْهُ بِثَمَنٍۭ بَخْسٍ دَرَٰهِمَ مَعْدُودَةٍ وَكَانُوا۟
فِيهِ مِنَ ٱلزَّٰهِدِينَ ﴿20﴾ ع 2 14 12

وَقَالَ ٱلَّذِى ٱشْتَرَىٰهُ مِن مِّصْرَ لِٱمْرَأَتِهِۦٓ أَكْرِمِى
مَثْوَىٰهُ عَسَىٰٓ أَن يَنفَعَنَآ أَوْ نَتَّخِذَهُۥ وَلَدًا ۚ
وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِى ٱلْأَرْضِ وَلِنُعَلِّمَهُۥ
مِن تَأْوِيلِ ٱلْأَحَادِيثِ ۚ وَٱللَّهُ غَالِبٌ عَلَىٰٓ أَمْرِهِۦ
وَلَٰكِنَّ أَكْثَرَ ٱلنَّاسِ لَا يَعْلَمُونَ ﴿21﴾

وَلَمَّا بَلَغَ أَشُدَّهُۥٓ ءَاتَيْنَٰهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ
نَجْزِى ٱلْمُحْسِنِينَ ﴿22﴾

| | |
|---|---|
| (23) అతను ఉంటున్న ఇంటిలోని స్త్రీ అతని కోసం వల పన్నసాగింది. ఒకరోజు తలుపులు మూసి, "రా...అంతా నీ కోసమే" అని అన్నది. యూసుఫ్ ఇలా అన్నాడు : "నేను అల్లాహ్ శరణు వేడుకుంటు న్నాను. నా ప్రభువు నాకు మంచి స్థానం ప్రసాదించాడు. ఇలాంటి స్వామిద్రోహం చేసేవారు ఎన్నటికీ సాఫల్యం పొందలేరు." | وَرَاوَدَتْهُ الَّتِيْ هُوَ فِيْ بَيْتِهَا عَنْ نَّفْسِهٖ وَغَلَّقَتِ الْاَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ؕ قَالَ مَعَاذَ اللّٰهِ اِنَّهٗ رَبِّيْٓ اَحْسَنَ مَثْوَايَ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ﴿23﴾ |

1 – 22 వాక్యాల వివరణ :

1 : అలిఫ్–లామ్–రా. ఇవి విడి అక్షరాలు. వీటి అర్థం అల్లాహ్‌కే తెలుసు. ఖుర్ఆన్ ఒక దివ్య గ్రంథం. ఎందుకంటే దీని సందేశం, బోధనలు స్పష్టంగా ఉన్నాయి. ఉపదేశాలు ఆదేశాలూ, ఉద్దేశాలు, అన్ని విపులంగా ఉన్నాయి. దీని ఉపదేశాలు మనసుల్లో నాటుకుపోతాయి. ఇంకోవైపు ఇతర గ్రంథాలు మానవ కల్పితాలకూ, మార్పులూ చేర్పులకూ గురయి అతి కష్టంగా తయారయ్యాయి. (దావదుత్ ఖుర్ఆన్)

2 : దైవగ్రంథాల అవతరణ కేవలం ప్రజలకు సన్మార్గ దర్శకత్వం కోసమే. ఆ గ్రంథం ఆ జాతి భాషలో ఉన్నప్పుడే ఈ ఉద్దేశం నెరవేరుతుంది. అందువల్లే అవతరించబడిన గ్రంథాలన్నీ ఆయా జాతుల భాషల్లోనే అవతరింపజేయబడ్డాయి. ఖుర్ఆన్ కూడా అరబ్బుల అరబీ భాషలోనే అవతరించింది. ఎందుకంటే అరబీ భాషకు ప్రాధాన్యత ఉంది. అందువల్లే అల్లాహ్ గొప్ప గ్రంథాన్ని (ఖుర్ఆన్) గొప్ప భాష (అరబీ)లో గొప్ప ప్రవక్త ముహమ్మద్ (స)పై, గొప్ప దైవదూత (జిబ్రీల్) (అ) ద్వారా అవతరింపజేసాడు. అది అవతరించిన స్థలం మక్కా పవిత్రమైనది. అది అవతరించిన మాసం కూడా (రమజాన్) పవిత్ర మాసమే.

3 : అంటే, జరిగిన యదార్థగాథలు. ఇందులో అసూయకు తగిన శాస్తి, దైవ సహాయం, మనోకాంక్షల ఉపద్రవాలు, మానవరోగాల, సంఘటనలను ఒక ప్రత్యేక శైలిలో తెలియజేయడం జరిగింది. అందువల్లే దీన్ని అహ్సనులు ఖసస్ అంటారు. (అహ్సనుల్ బయాన్)

4 : స్వప్నంలో చూసిన 11 నక్షత్రాలు అంటే, యూసుఫ్ సోదరులు, సూర్యచంద్రులు అంటే తల్లిదండ్రులు.

5 : యాఖూబ్ (అ)కు యూసుఫ్ (అ) సోదరుల గుణగణాలు తెలిసినందువల్లే ఆయన తన పుత్ర రత్నానికి హితబోధ చేసారు.

6 : ఆ స్వప్నం గురించి యాఖూబ్ (అ) విని అల్లాహ్ యూసుఫ్ (అ) కు దైవదౌత్యం ప్రసాదిస్తాడని, ఆయనకు ధర్మ సేవచేసే భాగ్యం ప్రసాదిస్తాడని వివరించారు. ఇంకా అతనికి మాటల పరమార్థాలను తెలుసుకునే శక్తిని ప్రసాదిస్తాడని చెప్పారు. వ్యాఖ్యాన కర్తలు సజ్దా గురించి యూసుఫ్ (అ) కు చేసిన సజ్దా గౌరవార్థం చేయబడిందని, మన ఇస్లామీయ షరీఅత్‌లో అల్లాహ్ తప్ప ఇతరులకు సజ్దా చేయడం నిషేధించబడిందని పేర్కొన్నారు. (తైసీరుల్ ఖుర్ఆన్)

7 : యూసుఫ్ మరియు ఆయన సోదరుల గాథ ఎంతో విచిత్రమైనది, అసామాన్యమైనదీను. ఈ గాథలో చదువరులకు హితబోధలు, గుణపాఠాలు లభిస్తాయి.

8 : బిన్ యామీన్ యూసుఫ్‌కు సొంత తమ్ముడు. వీరిద్దరూ ఒకే తల్లికి పుట్టినవారు. ఇతరులు ఇంకో తల్లికి

పుట్టారు. ఇతర సోదరులు తమ తండ్రి ఆ ఇద్దరినీ అధికంగా ప్రేమిస్తున్నాడనే అనుమానం వల్ల అసూయకు గురయ్యారు. తాము ఇంతమంది ఉన్నా తమను కాదని ఆ ఇద్దరినే అధికంగా ప్రేమిస్తున్నాడని అక్కసును వెళ్ళగ్రక్కారు.

9 : వారందరూ యూసుఫ్ (అ)కు వ్యతిరేకంగా కుట్రపన్నారు. యూసుఫ్‌నే తప్పించేస్తే సరిపోతుంది, అతన్ని చంపడమో లేదా తండ్రికి దూరం చెయ్యడమో చేయాలి. ఈ రెండు మార్గాలే మనముందు ఉన్నాయి. ఆ తరువాత పశ్చాత్తాపం చెంది క్షమాపణ కోరుకుందాం అనే ఆలోచనకు వచ్చారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వీరు పాపం చేయటానికి ముందే పశ్చాత్తాపం గురించి నిర్ణయించుకున్నారు.

10 : అందరికంటే పెద్దవాడైన షమ్ఊన్ లేదా రూబైల్ సోదరున్ని హత్య చేయటం సరికాదని, మహాపాపమని అన్నాడు. చివరికి యూసుఫ్‌ను ఒక పాడుబడిన నుయ్యిలో పడవేద్దామని, ఆ మార్గం గుండా వచ్చేపోయే బాటసారుల బృందాలు యూసుఫ్‌ని తీసుకుపోతారని అతన్ని అన్యాయంగా హత్య చేయటం జరగదనీ, ఈవిధంగా తమ మనోకాంక్ష కూడా నెరవేరుతుందని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. అయితే ఇది ఒకే ఒక్క పాపంలా కనబడుతుంది. కాని ఇందులో ఎన్నో పాపాలు ఉన్నాయి.

11 : నిర్ణయించుకున్న తరువాత యూసుఫ్‌ను తీసుకుపోవటానికి తండ్రి వద్దకు వచ్చారు. మా తమ్ముడైన యూసుఫ్ విషయంలో మమ్మల్ని నమ్మరెందుకు అని అన్నారు.

12 : రేపు మేము వన భోజనానికి వెళ్తున్నాము. యూసుఫ్‌ని కూడా మాతో పంపించండి. మేమందరము తింటాం, ఆడుతాం, మేము అతని పట్ల జాగ్రత్తగా ఉంటాము అని అన్నారు. (అఫ్‌జలుల్ కబీర్)

13 : యాఖూబ్(అ) వారితో ఇలా అన్నారు – 1. నేను యూసుఫ్‌ను విడిచి ఉండలేను. 2. మీరందరూ ఆటపాటల్లో ఉన్నప్పుడు అకస్మాత్తుగా తోడేలు వచ్చి యూసుఫ్‌ను ఎత్తుకుపోవచ్చు.

14 : ఎందుకంటే రెండో విషయం యూసుఫ్ ప్రాణాలకు సంబంధించినది. అందువల్ల వారు దీన్ని దృష్టిలో ఉంచుకున్నారు.

15, 16 : యూసుఫ్ తమతో ఆడుతాడని, తింటాడని తీసుకుపోయారు. అతన్ని ఓ బావిలో పడవేద్దామని నిర్ణయించుకున్నారు. వెళ్ళిన తరువాత వారు యూసుఫ్‌ని తిట్టడం కొట్టడం ప్రారంభించారు. ఇంకా అతన్ని బావి దగ్గరకు తీసుకొని వచ్చి అందులో పారవేసారు. అప్పుడు అల్లాహ్ యూసుఫ్ (అ)ను ఓదార్చి ధైర్యం చెప్పి, ఈ కుట్ర నుండి తప్పిస్తానని, నీవు వారికి ఈ సంఘటన గుర్తుచేసే సమయం వస్తుందని సూచించాడు.

17 : మేము సత్యవంతులమైనా యూసుఫ్ విషయంలో మీరు మా మాట నమ్మరు. మీరు మమ్మల్ని అనుమానిస్తున్నారు.

18 : ఒక మేకను జిబహ్ చేసి, దాని రక్తంలో అతని చొక్కాను తడిపి తీసుకొని వచ్చారు. యాఖూబ్ (అ) గ్రహించి "మీరు చెప్పింది అసత్యం" అని అన్నారు. అయిందేదో అయింది. ఓర్పు సహనం వహిస్తూ కాలం గడిపారు. కపటులు ఆయిషహ్ (ర)పై అపనిందలు వేసినపుడు కూడా ప్రవక్త(స) కు సమాధానంగా అల్లాహ్‌పై ప్రమాణంగా ఈ ఉదాహరణనే అవలంబిస్తాను, యూసుఫ్ (అ) తండ్రి యాఖూబ్ (అ) అవలంబించినట్లే నేనూ ఓర్పు సహనాన్ని వహిస్తాను. ఈ ఒక్క మార్గమే నాకు సరైనది అని అన్నారు.

19 : నీళ్ళు తోడినప్పుడు చేదలో యూసుఫ్ (అ) కూర్చుండిపోయారు. దాన్ని దృఢంగా పట్టుకున్నారు. ఒక అందమైన బాలుణ్ణి చూసి వారు ఆనందం పట్టలేకపోయారు. ఎందుకంటే ఆ కాలంలో బానిసల వ్యాపారం సర్వసామాన్యంగా ఉండేది. వాళ్ళు ఈ విషయాన్ని రహస్యంగా ఉంచారు.

(24) ఆమె అతని వైపునకు రాసాగింది. యూసుఫ్ కూడా ఆమె వైపునకు పోయి ఉండేవాడే, ఒకవేళ తన ప్రభువు నిదర్శనాన్ని చూసి ఉండకపోతే. మేము చెడు నుండి, నీతిబాహ్యత నుండి అతనికి దూరంగా ఉంచటానికి అలా జరిగింది. నిస్సందేహంగా అతడు మా ప్రియదాసుల్లో ఒకడు. (25) చివరికి యూసుఫ్, ఆమె ఒకరి వెనుక ఒకరు తలుపు వైపునకు పరుగెత్తారు. ఆమె వెనుక నుండి యూసుఫ్ చొక్కాను లాగి చింపివేసింది. ఉభయులూ వాకిలి వద్ద ఆమె భర్తను చూసారు. ఆయనను చూడగానే ఆమె ఇలా అనసాగింది, “నీ ఇల్లాలి గురించి చెడుగా ఆలోచించేవాడికి తగిన శిక్ష ఏమిటి? అతన్ని జైల్లో పెట్టటమో లేక తీవ్రయాతనకు గురిచెయ్యటమో తప్ప మరొక శిక్ష ఏముంటుంది?” (26) యూసుఫ్ ఇలా అన్నాడు, “ఈమెయే నన్ను వలలో వేసుకోవటానికి ప్రయత్నం చేసింది.” ఆ స్త్రీ కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి ఇలా సాక్ష్య మిచ్చాడు, “యూసుఫ్ చొక్కా ముందు భాగం నుండి చినిగి ఉన్నట్లయితే అప్పుడు ఈ స్త్రీ చెప్పేది నిజం, అతను పలికేది అబద్ధం.

وَلَقَدْ هَمَّتْ بِهٖ ۚ وَهَمَّ بِهَا لَوْلَاۤ اَنْ رَّاٰ بُرْهَانَ
رَبِّهٖ ؕ كَذٰلِكَ لِنَصْرِفَ عَنْهُ السُّوْٓءَ وَالْفَحْشَآءَ ؕ
اِنَّهٗ مِنْ عِبَادِنَا الْمُخْلَصِيْنَ ﴿24﴾

وَاسْتَبَقَا الْبَابَ وَقَدَّتْ قَمِيْصَهٗ مِنْ دُبُرٍ
وَّاَلْفَيَا سَيِّدَهَا لَدَا الْبَابِ ؕ قَالَتْ مَا جَزَآءُ
مَنْ اَرَادَ بِاَهْلِكَ سُوْٓءًا اِلَّاۤ اَنْ يُّسْجَنَ اَوْ عَذَابٌ
اَلِيْمٌ ﴿25﴾

قَالَ هِيَ رَاوَدَتْنِيْ عَنْ نَّفْسِيْ وَشَهِدَ شَاهِدٌ مِّنْ
اَهْلِهَا ۚ اِنْ كَانَ قَمِيْصُهٗ قُدَّ مِنْ قُبُلٍ فَصَدَقَتْ
وَهُوَ مِنَ الْكٰذِبِيْنَ ﴿26﴾

21 : ఈజిప్టులోని ఒక ఉన్నతాధికారి యూసుఫ్‌ను కొన్నాడు. ఇబ్నె అబ్బాస్ (ర) ప్రకారం అతడు ఆర్థిక శాఖకు చెందిన ఉన్నతాధికారి. అతనికి సంతానం లేదు. యూసుఫ్‌ను చూసిన వెంటనే అతను బానిస కాదని ఒక గొప్ప వంశానికి చెందినవాడని, అదృష్టం సరిగాలేక ఇలా జరిగిందని గుర్తించాడు. తన భార్య అయిన జులేఖాతో ఇతన్ని చాలా జాగ్రత్తగా, గారాబంగా ఉంచమని అతన్ని దత్తత తీసుకుందామని అన్నాడు. ఈ విధంగా అల్లాహ్ యూసుఫ్ (అ) రాజకీయ శిక్షణ కొరకు ఏర్పాట్లు చేసాడు. (తైసీరుల్ ఖుర్ఆన్)

22 : ఇబ్నెఅబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం 33 సం.రాల వయస్సు రాగానే అల్లాహ్ అతన్ని ఈజిప్టు రాజ్యాధికారాన్ని బుద్ధిజ్ఞానాలను, ఆలోచనాశక్తిని, దైవదౌత్యాన్ని ప్రసాదించాడు. సత్కార్యాలు చేసే వారికి మంచి ప్రతిఫలం తప్పక లభిస్తుందని అల్లాహ్ వాగ్దానం చేసాడు. 'కజాలిక నజ్‌జిల్ మొహ్సినీన్' – (మేము సజ్జనులను ఇలాగే కటాక్షిస్తాము) – దీని నేపథ్యంలో ఇబ్నె జరీర్ తబ్రీ వ్యాఖ్య గమనించదగినది. ఆయన ఇలా అన్నారు : అంతిమ దైవప్రవక్త (స)ను అల్లాహ్ ఈ వాక్యం ద్వారా ఓదారుస్తున్నాడు. ఓ ముహమ్మద్! మేము త్వరలోనే మిమ్మల్ని ఈ మక్కా అవిశ్వాసుల చెర నుండి విముక్తిని ప్రసాదించి, వారిపై మీకు అధికారాన్ని కూడా ఇస్తాము అని ధైర్యం చెబుతున్నాడు.

وَاِنْ كَانَ قَمِيْصُهٗ قُدَّ مِنْ دُبُرٍ فَكَذَبَتْ وَهُوَ مِنَ
الصّٰدِقِيْنَ ﴿27﴾
فَلَمَّا رَاٰ قَمِيْصَهٗ قُدَّ مِنْ دُبُرٍ قَالَ اِنَّهٗ مِنْ
كَيْدِكُنَّ ط اِنَّ كَيْدَكُنَّ عَظِيْمٌ ﴿28﴾
يُوْسُفُ اَعْرِضْ عَنْ هٰذَا سكتة وَاسْتَغْفِرِيْ
لِذَنْۢبِكِ ج اِنَّكِ كُنْتِ مِنَ الْخٰطِـِٕيْنَ ﴿29﴾ ع 3 9 13
وَقَالَ نِسْوَةٌ فِي الْمَدِيْنَةِ امْرَاَتُ الْعَزِيْزِ تُرَاوِدُ
فَتٰىهَا عَنْ نَّفْسِهٖ ج قَدْ شَغَفَهَا حُبًّا ط اِنَّا لَنَرٰىهَا
فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿30﴾
فَلَمَّا سَمِعَتْ بِمَكْرِهِنَّ اَرْسَلَتْ اِلَيْهِنَّ
وَاَعْتَدَتْ لَهُنَّ مُتَّكَاً وَّاٰتَتْ كُلَّ وَاحِدَةٍ مِّنْهُنَّ
سِكِّيْنًا وَّقَالَتِ اخْرُجْ عَلَيْهِنَّ ج فَلَمَّا رَاَيْنَهٗ
اَكْبَرْنَهٗ وَقَطَّعْنَ اَيْدِيَهُنَّ ز وَقُلْنَ حَاشَ لِلّٰهِ مَا
هٰذَا بَشَرًا ط اِنْ هٰذَا اِلَّا مَلَكٌ كَرِيْمٌ ﴿31﴾
قَالَتْ فَذٰلِكُنَّ الَّذِيْ لُمْتُنَّنِيْ فِيْهِ ط وَلَقَدْ
رَاوَدْتُّهٗ عَنْ نَّفْسِهٖ فَاسْتَعْصَمَ ط وَلَئِنْ لَّمْ
يَفْعَلْ مَا اٰمُرُهٗ لَيُسْجَنَنَّ وَلَيَكُوْنًا مِّنَ الصّٰغِرِيْنَ ﴿32﴾
قَالَ رَبِّ السِّجْنُ اَحَبُّ اِلَيَّ مِمَّا يَدْعُوْنَنِيْ اِلَيْهِ ج
وَاِلَّا تَصْرِفْ عَنِّيْ كَيْدَهُنَّ اَصْبُ اِلَيْهِنَّ وَاَكُنْ
مِّنَ الْجٰهِلِيْنَ ﴿33﴾

(27) కాని అతని చొక్కా వెనుక భాగం నుండి చినిగి ఉన్నట్లయితే ఆ స్త్రీ చెప్పేది అబద్ధం, అతను పలికేది నిజం. (28) యూసుఫ్ చొక్కా వెనుక నుండి చినిగి ఉండటాన్ని చూసిన భర్త ఇలా అన్నాడు, "ఇవి మీ స్త్రీల పన్నాగాలు. నిజంగా మీ పన్నాగాలు మహా భయంకరంగా ఉంటాయి." (29) ఓ యూసుఫ్! ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలెయ్యి. ఓ స్త్రీ! నీ అపరాధానికి క్షమాభిక్ష కోరుకో. నిస్సందేహంగా తప్పు నీదే. (30) నగరంలోని స్త్రీలు ఇలా చర్చించుకోసాగారు – "అజీజ్ భార్య తన యువ బానిస వెంట పడింది. ఆమె అతని ప్రేమలో పడింది. మా దృష్టిలో ఆమె చేసినది స్పష్టమైన పొరపాటే. (31) వారి అభ్యంతరకరమైన మాటలను విని ఆమె వారికి ఆహ్వానం పంపింది. వారి కొరకు దిండ్లతో అలంకరించబడిన విందును ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి ముందు ఒక కత్తిని పెట్టింది. వారి ముందుకు రమ్మని యూసుఫ్‌కు సైగ చేసింది. ఆ స్త్రీలు అతన్ని చూసిన వెంటనే ఆశ్చర్యానికి గురయ్యారు. తమ చేతులను కోసుకున్నారు. అప్రయత్నంగా ఇలా అన్నారు – "అల్లాహ్ మహిమ" ఇతను మానవుడు కాదు. ఇతను గొప్ప దైవదూతే. (32) అప్పుడు అజీజ్ భార్య ఇలా అన్నది – "ఇతని గురించే కదా మీరు నాపై నిందలు వేసింది. నేనతన్ని మోహించటానికి ప్రయత్నించాను. కాని అతడు తప్పించుకున్నాడు. ఒకవేళ అతడు నా మాట వినకపోతే చెరసాల పాలౌతాడు. తీవ్ర అవమానానికి గురవుతాడు.

(33) యూసుఫ్ ఇలా ప్రార్థించాడు : "ఓ నా ప్రభూ! వారు కోరే పనిని చెయ్యటం కంటే జైలే నాకు ఇష్టం. ఒకవేళ నీవు వారి కుట్రల నుండి నన్ను తప్పించక పోతే నేను వారి వలలో చిక్కుకొని అజ్ఞానులలో కలిసిపోతాను."

فَاسْتَجَابَ لَهٗ رَبُّهٗ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ؕ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿34﴾

(34) అతని ప్రభువు అతని ప్రార్థనను స్వీకరించాడు. ఆ స్త్రీల బారి నుండి అతన్ని రక్షించాడు. నిస్సందేహంగా ఆయనే అందరి మొరలనూ వినేవాడు. అన్నీ తెలిసినవాడు.

ثُمَّ بَدَا لَهُمْ مِّنْۢ بَعْدِ مَا رَاَوُا الْاٰيٰتِ لَيَسْجُنُنَّهٗ حَتّٰى حِيْنٍ ﴿35﴾ ع 4 6 14

(35) సాక్ష్యాధారాలు చూసిన తర్వాత కూడా అతన్ని కొంతకాలం జైలులో పెట్టాలనే ఆలోచన వారికి తట్టింది.

وَدَخَلَ مَعَهُ السِّجْنَ فَتَيٰنِ ؕ قَالَ اَحَدُهُمَاۤ اِنِّیْۤ اَرٰىنِیْۤ اَعْصِرُ خَمْرًا ۚ وَقَالَ الْاٰخَرُ اِنِّیْۤ اَرٰىنِیْۤ اَحْمِلُ فَوْقَ رَاْسِیْ خُبْزًا تَاْكُلُ الطَّيْرُ مِنْهُ ؕ نَبِّئْنَا بِتَاْوِيْلِهٖ ۚ اِنَّا نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ﴿36﴾

(36) జైలులో అతనితో పాటు మరో ఇద్దరు బానిసలు కూడా ప్రవేశించారు. వారిలో ఒకడు ఇలా అన్నాడు, "కలలో నేను సారాయి పిండుతూ ఉన్నట్లు చూసాను." ఇంకొకడు ఇలా అన్నాడు : "నా తలపై రొట్టెలు ఉన్నాయి. వాటిని పక్షులు తింటున్నట్లు నేను కలలో చూసాను. మాకు వాటి పరమార్థం తెలుపు. నిన్ను మేము మంచివాడిగా చూస్తున్నాము."

قَالَ لَا يَاْتِيْكُمَا طَعَامٌ تُرْزَقٰنِهٖۤ اِلَّا نَبَّاْتُكُمَا بِتَاْوِيْلِهٖ قَبْلَ اَنْ يَّاْتِيَكُمَا ؕ ذٰلِكُمَا مِمَّا عَلَّمَنِیْ رَبِّیْ ؕ اِنِّیْ تَرَكْتُ مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ كٰفِرُوْنَ ﴿37﴾

(37) యూసుఫ్ ఇలా అన్నాడు : "ఇక్కడ మీకు ఇవ్వబడే భోజనం రాక ముందు నేను ఈ స్వప్నాల భావాన్ని మీకు వివరిస్తాను. ఇది నా ప్రభువు నాకు ప్రసాదించిన విద్యయే. అల్లాహ్‌ను విశ్వసించనివారి, పరలోకాన్ని తిరస్కరించేవారి విధానాన్ని నేను వదలిపెట్టాను.

وَاتَّبَعْتُ مِلَّةَ اٰبَآءِیْۤ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ ؕ مَا كَانَ لَنَاۤ اَنْ نُّشْرِكَ بِاللّٰهِ مِنْ شَیْءٍ ؕ ذٰلِكَ مِنْ فَضْلِ اللّٰهِ عَلَيْنَا وَعَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿38﴾

(38) నా పెద్దలైన ఇబ్రాహీమ్, ఇస్‌హాఖ్, యాఖూబ్‌ల మతాన్ని అవలంబించాను. ఇతరుల్ని అల్లాహ్‌కు భాగస్వామిగా చెయ్యటం మా విధానం కాదు. ఇదంతా మనపైనా, మానవులందరిపైనా అల్లాహ్ అనుగ్రహమే. కాని చాలామంది కృతజ్ఞత చూపరు.

يٰصَاحِبَیِ السِّجْنِ ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ؕ ﴿39﴾

(39) ఓ నా చెరసాల మిత్రులారా! అనేకమంది విభిన్న ప్రభువులు మేలా లేక సర్వశక్తి సంపన్నుడు అయిన ఒకే ఒక్క దేవుడు అల్లాహ్ మేలా?

مَا تَعۡبُدُوۡنَ مِنۡ دُوۡنِهٖۤ اِلَّاۤ اَسۡمَآءً سَمَّيۡتُمُوۡهَاۤ
اَنۡتُمۡ وَاٰبَآؤُكُمۡ مَّاۤ اَنۡزَلَ اللّٰهُ بِهَا مِنۡ سُلۡطٰنٍ‌ؕ
اِنِ الۡحُكۡمُ اِلَّا لِلّٰهِ‌ؕ اَمَرَ اَلَّا تَعۡبُدُوۡۤا اِلَّاۤ اِيَّاهُ‌ؕ
ذٰلِكَ الدِّيۡنُ الۡقَيِّمُ وَلٰـكِنَّ اَكۡثَرَ النَّاسِ لَا
يَعۡلَمُوۡنَ ﴿40﴾

يٰصَاحِبَىِ السِّجۡنِ اَمَّاۤ اَحَدُكُمَا فَيَسۡقِىۡ رَبَّهٗ
خَمۡرًا‌ ۚ وَاَمَّا الۡاٰخَرُ فَيُصۡلَبُ فَتَاۡكُلُ الطَّيۡرُ مِنۡ
رَّاۡسِهٖ‌ ؕ قُضِىَ الۡاَمۡرُ الَّذِىۡ فِيۡهِ تَسۡتَفۡتِيٰنِ ؕ ﴿41﴾

وَقَالَ لِلَّذِىۡ ظَنَّ اَنَّهٗ نَاجٍ مِّنۡهُمَا اذۡكُرۡنِىۡ عِنۡدَ
رَبِّكَ فَاَنۡسٰٮهُ الشَّيۡطٰنُ ذِكۡرَ رَبِّهٖ فَلَبِثَ فِى
السِّجۡنِ بِضۡعَ سِنِيۡنَ ؑ ﴿42﴾ ع 5 7 15

(40) ఆయనను వదలి మీరు దాస్యం చేస్తున్నవి, మీరూ మీ తాతముత్తాతలూ కల్పించుకున్న కొన్ని పేర్లు మాత్రమే. దీని గురించి అల్లాహ్ ఏ సూచననూ అవతరింపజెయ్యలేదు. పరిపాలించే అధికారం అల్లాహ్‌కు తప్ప మరొకరికి లేదు. ఆయన్ని తప్ప మీరు ఇతరులెవ్వరి దాస్యాన్నీ చెయ్యకూడదని ఆయన ఆజ్ఞాపించాడు. ఇదే స్థిరమైన ధర్మం. కాని చాలామందికి ఇది తెలియదు. (41) తోటి ఖైదీలారా! మీలో ఒకడు తన ప్రభువునకు మధువు త్రాపిస్తాడు. ఇంకొకడు శిలువ పైకి ఎక్కించబడతాడు. పక్షులు అతని తలను పొడిచి పొడిచి తింటాయి. మీరు అడిగిన సమస్య పరిష్కరించబడింది. (42) వారిలో విడుదల అవుతాడనే వాడితో యూసుఫ్ ఇలా అన్నాడు – "నీ ప్రభువు వద్ద నా గురించి ప్రస్తావించు." కాని షైతాను అతన్ని మరపునకు గురిచేసాడు. ఈ విధంగా యూసుఫ్ జైలులోనే కొన్ని సంవత్సరాలు ఉండిపోయాడు.

23 – 42 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో యూసుఫ్‌ను కొనుక్కున్న ఈజిప్టు అధికారి ఆయన్ని తన అంతః పురంలో ఉంచి, గారాబంగా పెంచాడని పేర్కొనబడింది.

ఇప్పుడు ఈ వాక్యాల్లో ఈజిప్టు అధికారి భార్య (జులేఖా) యూసుఫ్‌తో అక్రమ సంబంధానికి ఆహ్వానించిందని, తగిన ప్రతిఫలం ఇస్తానని ఆశ చూపిందని, కాని యూసుఫ్ (అ) రెంటినీ తిరస్కరించాడని, అప్పుడు జులేఖా జైల్లో వేస్తానని హెచ్చరించిందని, అప్పుడు యూసుఫ్ (అ) జైల్లోకి వెళ్ళడానికి సిద్ధమేగాని చెడు కార్యానికి సిద్ధంగాలేనని విన్నవించుకున్నాడు. చివరికి జైలుకు వెళ్ళవలసి వచ్చింది కాని పాపకార్యానికి మాత్రం పాల్పడలేదని వివరించబడింది.

23 – 28 : జులేఖా యూసుఫ్‌ను మోహించడం, కఠిన పరీక్షకు గురిచేయడం, ఓడిపోయి ఆరోపణలు చేయడం, యూసుఫ్ ఇంత జరిగినా చెడుకు దూరంగా ఉండటం, ఆరోపణలు అసత్యం అని రుజువు కావటం.

23వ వాక్యం నుండి ఈ సంఘటన మొదలవుతుంది. ఇది యూసుఫ్ (అ) జీవితంలోని ప్రధాన ఘట్టంగా పరిగణించబడుతుంది.

తౌరాతులో యూసుఫ్ (అ) విశ్వసుందరుడని ఉంది. (6–39) యూసుఫ్ యుక్త వయస్సుకు రాగానే జులేఖా అతన్ని మోహించింది, అతన్ని వల్లో వేసుకోవటానికి అనేక రకాలుగా ప్రయత్నించింది. చివరి ఆయుధంగా ఏకాంతంలో హద్దులు మీరి ప్రవర్తించింది. ఉద్రేకానికి లోనుచేసింది.

https://teluguislam.net/quran/

వాస్తవాన్ని గురించి వివరించిన వ్యక్తిని సాక్షిగా పేర్కొనడం జరిగింది. అపరాధం ఆ స్త్రీదే అని, యూసుఫ్ నిరపరాధి అని సాక్ష్యం ఇవ్వబడింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, సాక్ష్యం ఇచ్చే ఆ వ్యక్తి ఆ స్త్రీ కుటుంబానికి చెందినవాడే. (తర్జుమానుల్ ఖుర్ఆన్)

30, 31 : యూసుఫ్ మరియు జులేఖాల ఈ సంఘటన నగరంలో దావానలంలా వ్యాపించింది. యూసుఫ్‌ను ఆమె మోహించటానికి ప్రయత్నిస్తుందని, అతని ప్రేమలో పడి పిచ్చిగా ప్రవర్తిస్తోందని స్త్రీలు చెప్పుకున్నారు.

జులేఖాకు ఈ విషయం తెలిసింది. నగర ప్రముఖ స్త్రీలను ఆహ్వానించి మంచి విందు ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరి ముందు పళ్లు కోసుకునే కత్తి ఉంచింది. ఆ తరువాత యూసుఫ్‌ని వారి ముందుకు రమ్మని ఆదేశించింది. స్త్రీలు అతని అందానికి దిగ్భ్రాంతి చెంది, మైమరచి తమ ముందు ఉన్న పళ్ళకు బదులు చేతివేళ్లు కోసుకున్నారు. ఆశ్చర్యచకితులై ఇతగాడు మానవుడు కాడు గొప్ప దైవదూత అని అరవసాగారు. తానే కాదు, ఏ స్త్రీ కూడా అతన్ని చూసి సహనం వహించలేదని తెలుపటానికి జులేఖా ఈ ఏర్పాటు చేసింది. (తైసీరుర్రహ్మాన్)

32 : యూసుఫ్‌ని చూసి ఆగలేని స్త్రీలనుద్దేశించి, "ఈ యువకుని గురించే కదా మీరు నాపై అపనిందలు వేసారు. ఒకసారి చూస్తేనే మీకు మతిపోయింది. ఇప్పుడు కూడా మీరు నన్ను ఆ విధంగా అంటారా? అని ప్రశ్నించింది. స్త్రీల దిగ్భ్రాంతి ఆమెను మరీ ప్రోత్సహించింది. సిగ్గులజ్జల తెరలన్నీ తొలగిపోయి మళ్ళీ తన చెడు సంకల్పాన్ని వ్యక్తం చేసింది.

33 : యూసుఫ్ (అ) తన మనసులోనే ప్రార్థించారు – ఎందుకంటే విశ్వాసికి దుఆ ఆయుధం వంటిది. ఒక హదీసులో ఇలా ఉంది, "తీర్పు దినంనాడు ఏడు రకాలకు చెందిన వ్యక్తులు అల్లాహ్ సింహాసనం నీడలో ఉంటారు. వీరిలో ఒక వ్యక్తి అందం, అంతస్తు ఉన్న ఒక స్త్రీ వ్యభిచార చర్యకు ఆహ్వానించినపుడు, 'నేను అల్లాహ్‌కు భయపడుతున్నాను' అని పలికినవాడు కూడా ఉంటాడు." (సహీహ్ బుఖారీ – హ.నెం.620). సాక్ష్యాధారాలు దొరికినా అధికారి చెడు నడత గల స్త్రీని యూసుఫ్‌కు దూరంగా ఉంచదలిచాడు. అందువల్లే యూసుఫ్‌ని జైల్లో ఉంచటం జరిగింది.

ఖుర్ఆన్‌లోని 36వ వాక్యంలో కూడా దీని సూచనలు ఉన్నాయి. మొదటిది ఆ ఇద్దరు ఖైదీలు వచ్చి తమ స్వప్నాల భావాన్ని కోరటం. వీరిద్దరూ ఆ అధికారి కార్యాలయంలోని నౌకర్లే. వీరిలో ఒకరు మధుపానం త్రాపించేవాడు. ఇంకొకరు సేవకుడు. కొన్ని కారణాల వల్ల వీరిని జైల్లో పెట్టటం జరిగింది. యూసుఫ్ (అ) అల్లాహ్ ప్రవక్తగా ఉండేవారు. సందేశ ప్రచారం, ఆరాధన, దైవభీతి, వివేకం, సద్గుణ సంపన్నులుగా ఉండేవారు. స్వప్నాల భావం తెలిపే శక్తిని అల్లాహ్ ఆయనకు ప్రసాదించాడు. (అహ్సనుల్ బయాన్)

39, 40 : యూసుఫ్ జైల్లో తన స్నేహితుల నుద్దేశించి వారికి దేవుని ఏకత్వం గురించి ఉపదేశించారు. కేవలం అల్లాహ్‌నే ఆరాధించాలనీ, ఆయనకు ఎవరూ సాటిలేరని, మీ జాతి అల్లాహ్‌ను వదలి ఎవరిని ప్రార్థిస్తుందో వారికి ఎలాంటి స్థానం లేదనీ, కేవలం పెట్టుకున్న పేర్లనీ, దీన్నీ సాటి కల్పించటం అంటారనీ, అనేకమంది ఆరాధ్యులు మేలా లేక ఒక్క ఆరాధ్యుడా? మీరే చెప్పండి అని బోధించి, ఒక ప్రవక్తగా తన ప్రధాన కర్తవ్యం నెరవేర్చారు.

ఆ తరువాత ఇతర ఖైదీలతో ఇలా అన్నారు – మీ జాతి వారు ప్రపంచంలోని వేటిని ప్రార్థిస్తున్నారో, వేటిని ఆరాధ్యులుగా చేసుకున్నారో ఇవన్నీ కేవలం పేర్లుమాత్రమే. ఎటువంటి ఆధారం లేకుండా ఆరాధ్యులుగా చేసుకున్నారు. అల్లాహ్ సృష్టితాల ఆరాధన చేయమని ఎటువంటి ఆదేశం ఇవ్వలేదు. మానవుడు అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ తలవంచరాదు. నా సందేశం ఇదే. ఇదే సరయిన మార్గం. దీన్నే అనుసరించమని అల్లాహ్ ఆదేశించాడు అని కూడా చెప్పారు.

وَقَالَ الْمَلِكُ إِنِّىٓ أَرَىٰ سَبْعَ بَقَرَٰتٍ سِمَانٍ
يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعَ سُنۢبُلَٰتٍ خُضْرٍ
وَأُخَرَ يَابِسَٰتٍ ۖ يَٰٓأَيُّهَا الْمَلَأُ أَفْتُونِى فِى رُءْيَٰىَ إِن
كُنتُمْ لِلرُّءْيَا تَعْبُرُونَ ﴿43﴾

قَالُوٓا أَضْغَٰثُ أَحْلَٰمٍ ۖ وَمَا نَحْنُ بِتَأْوِيلِ
الْأَحْلَٰمِ بِعَٰلِمِينَ ﴿44﴾

وَقَالَ الَّذِى نَجَا مِنْهُمَا وَادَّكَرَ بَعْدَ أُمَّةٍ أَنَا۠
أُنَبِّئُكُم بِتَأْوِيلِهِۦ فَأَرْسِلُونِ ﴿45﴾

يُوسُفُ أَيُّهَا الصِّدِّيقُ أَفْتِنَا فِى سَبْعِ بَقَرَٰتٍ
سِمَانٍ يَأْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَسَبْعِ سُنۢبُلَٰتٍ
خُضْرٍ وَأُخَرَ يَابِسَٰتٍ لَّعَلِّىٓ أَرْجِعُ إِلَى النَّاسِ
لَعَلَّهُمْ يَعْلَمُونَ ﴿46﴾

(43) రాజు ఇలా అన్నాడు, "నేను కలలో ఇలా చూసాను : బలిసిన ఏడు ఆవులను బక్క చిక్కిన ఏడు ఆవులు తింటున్నాయి. ఏడు ధాన్యపు వెన్నులు పచ్చగా ఉన్నాయి. మరొక ఏడు ఎండిపోయి ఉన్నాయి. సభికులారా! మీకు స్వప్నాల భావం తెలిస్తే నాకు ఈ స్వప్న భావాన్ని వివరించండి."

(44) వారు ఇలా అన్నారు – "ఇవి పీడకలలాంటివి. మాకు ఇలాంటి పీడకలల భావం తెలియదు."

(45) ఆ ఇద్దరిలో విడుదలయిన వ్యక్తికి చాలా కాలం తరువాత విషయం గుర్తుకు వచ్చింది. అతడు ఇలా అన్నాడు – "నేను మీకు దీని భావాన్ని వివరిస్తాను. నన్ను పంపించండి. (46) 'యూసుఫ్! ఓ సత్య వంతుడా! నాకు ఈ స్వప్నాన్ని గురించి తెలుపు. 'ఏడు బలిసిన ఆవులను, ఏడు సన్నని ఆవులు తింటున్నాయి. ఏడు వెన్నులు పచ్చగా ఉంటే మరొక ఏడు వెన్నులు ఎండిపోయి ఉన్నాయి. నేను వారి వద్దకు తిరిగివెళ్ళాలి. వారు కూడా తెలుసు కుంటారు."

ఈ మార్గమే అల్లాహ్‌కు ప్రీతికరమైనది. చాలామంది ఈ మార్గాన్ని అనుసరించనందువల్లే సాటి కల్పించటానికి గురయ్యారు. జైల్లోని మిత్రులు అతని గొప్పదనం, పాండిత్యం చూసిన తర్వాతనే వారు అతనికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. అయితే యూసుఫ్ (అ) సమాధానానికి ముందు దేవుని ఏకత్వం గురించి సందేశం వినిపించారు. ఎందుకంటే, ఇది వారి సమస్యకన్నా ప్రధానమైనది. అదీగాక వారిలో వినే, స్వీకరించే, ఆలోచించే శక్తి ఉండేది. తన కర్తవ్యం నెరవేరిన తర్వాత వారి ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

41, 42 : మొదటి వ్యక్తి తన ఉద్యోగంలో చేరిపోతాడు. రెండవ వ్యక్తి ఉరితీయబడతాడు. అతని తలను గ్రద్దలు పీక్కుతింటాయి. ఇవి జరిగే తీరుతాయని కచ్చితంగా చెప్పారు. ఎందుకంటే అప్పటి వరకు "స్వప్నాల భావం తెలిపే ఆచారం లేదు." ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు – "స్వప్నం భావం తెలుపనంతవరకు అలాగే ఉంటుంది, కాని దాని భావం తెలుపడం జరిగితే అది జరిగే తీరుతుంది. చక్రవర్తికి సారా త్రాపించేవాడు విడుదల అవుతాడని భావించి అతనితో, "నీ అధికారి వద్ద నా గురించి ప్రస్తావించు" అని అన్నారు యూసుఫ్ (అ). అతడు విడుదలై యూసుఫ్ (అ) గురించి ప్రస్తావించటం మరచిపోయాడు. అయితే ఇది కూడా షైతాన్ కుట్రే. ఈ విధంగా ప్రవక్త సంవత్సరాల తరబడి జైల్లో ఉండాలని. (అఫ్‌జలుల్ కబీర్).

(47) యూసుఫ్ ఇలా అన్నారు, ఏడు సంవత్సరాల వరకు మీరు ఎడతెగకుండా సేద్యం చేస్తూ ఉంటారు. మీరు కోసిన పంటలో కొంత భాగాన్ని మీకు ఆహారంగా పనికి వచ్చేటందుకు తీసిపెట్టుకోండి. మిగతా భాగాన్ని వెన్నులలోనే ఉంచండి.

(48) తరవాతి ఏడు సంవత్సరాలు బహు గడ్డుగా ఉంటాయి. ఆ కాలంలో అప్పటి కొరకు మీరు నిలువ చేసి ఉంచిన ధాన్యం మొత్తం మీరు తింటారు. ఏమైనా మిగిలితే అది మీరు దాచిపెట్టి ఉంచుకున్నదే మిగులుతుంది. (49) దాని తరువాత మరొక సంవత్సరం వస్తుంది. అప్పుడు ప్రజలను పుష్కలమైన వర్షాలతో ఆదుకోవటం జరుగుతుంది. వారు రసాన్ని పిండుతారు." (50) రాజు ఇలా అన్నాడు : "అతనిని నా వద్దకు తీసుకురండి." కాని రాజదూత యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు, యూసుఫ్ ఇలా అన్నాడు : "నీ ప్రభువు వద్దకు తిరిగి వెళ్ళు. తమ చేతులను కోసుకున్న స్త్రీల వ్యవహారం గురించి అతన్ని అడుగు. నా ప్రభువుకు వారి జిత్తుల గురించి బాగా తెలుసు. (51) రాజు ఆ స్త్రీలను ఇలా విచారించాడు – "మీరు యూసుఫ్‌ను మోహించటానికి ప్రయత్నించినప్పుడు మీకు కలిగిన అనుభవం ఎటువంటిది?" వారందరూ ఏకకంఠంగా ఇలా అన్నారు, "అల్లాహ్ సాక్షి. అతనిలో మేము ఏ దోషాన్నీ చూడలేదు." అజీజ్ భార్య ఇలా అన్నది."ఇప్పుడు సత్యం బట్టబయలయింది. అతన్ని కవ్వించింది నేనే. నిస్సందేహంగా అతడు సత్యవంతుడు. (52) ఇందులో నా ఉద్దేశం ఏమిటంటే నేను అతనికి ద్రోహం చేయలేదనీ, ద్రోహుల కుట్రలను అల్లాహ్ పారనీయడనీ తెలియ జేయటం కోసమే."

قَالَ تَزْرَعُونَ سَبْعَ سِنِينَ دَأَبًا ۚ فَمَا حَصَدتُّمْ
فَذَرُوهُ فِي سُنبُلِهِ إِلَّا قَلِيلًا مِّمَّا تَأْكُلُونَ ﴿47﴾

ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ سَبْعٌ شِدَادٌ يَأْكُلْنَ مَا
قَدَّمْتُمْ لَهُنَّ إِلَّا قَلِيلًا مِّمَّا تُحْصِنُونَ ﴿48﴾

ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ عَامٌ فِيهِ يُغَاثُ النَّاسُ
وَفِيهِ يَعْصِرُونَ ﴿49﴾ ع 6 7 16

وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ ۚ فَلَمَّا جَاءَهُ الرَّسُولُ
قَالَ ارْجِعْ إِلَىٰ رَبِّكَ فَاسْأَلْهُ مَا بَالُ النِّسْوَةِ اللَّاتِي
قَطَّعْنَ أَيْدِيَهُنَّ ۚ إِنَّ رَبِّي بِكَيْدِهِنَّ عَلِيمٌ ﴿50﴾

قَالَ مَا خَطْبُكُنَّ إِذْ رَاوَدتُّنَّ يُوسُفَ عَن
نَّفْسِهِ ۚ قُلْنَ حَاشَ لِلَّهِ مَا عَلِمْنَا عَلَيْهِ مِن
سُوءٍ ۚ قَالَتِ امْرَأَتُ الْعَزِيزِ الْآنَ حَصْحَصَ
الْحَقُّ أَنَا رَاوَدتُّهُ عَن نَّفْسِهِ وَإِنَّهُ لَمِنَ
الصَّادِقِينَ ﴿51﴾

ذَٰلِكَ لِيَعْلَمَ أَنِّي لَمْ أَخُنْهُ بِالْغَيْبِ وَأَنَّ اللَّهَ لَا
يَهْدِي كَيْدَ الْخَائِنِينَ ﴿52﴾

43 – 52 వాక్యాల వివరణ :

43 – 49 – ఆ తరువాత 43 వాక్యంలో సూచించిన సంఘటన జరిగింది.

ఇక్కడ ఖుర్ఆన్ సభికుల సమాధానాన్ని పేర్కొంది. సభికులు రాజు యొక్క స్వప్నానికి తగిన సమాధానం ఇవ్వలేకపోయినందువల్ల దానికి ఏమాత్రం ప్రాముఖ్యత ఇవ్వలేదు. కాని సేవకునికి ఈ స్వప్నం గురించి విని తన స్వప్నం సంగతి గుర్తుకు వచ్చింది. అతను వెంటనే రాజుకు ఇదంతా విన్నవించుకున్నాడు. అతని అనుమతితో యూసుఫ్ వద్దకు వెళ్ళాడు. యూసుఫ్ ఇచ్చిన సమాధానాన్ని తీసుకొని రాజు వద్దకు వచ్చి విన్పించాడు. రాజు ఆ స్వప్న భావాన్ని విన్న వెంటనే యూసుఫ్‌ని సభకు రప్పించమని ఆజ్ఞాపించాడు.

50, 51 : యూసుఫ్ తనను విడుదల చేసే శుభవార్తను విన్నారు. కాని ముందు తన కేసు విచారించమని, ఆ తరువాతే చెరసాల నుండి బయటికి వస్తానని చెప్పటం, రాజు విచారించటం, ఆయన నిర్దోషిగా రుజువు కావటం, జులేఖా తన తప్పును ఒప్పుకోవటం జరిగింది.

ఆ స్వప్న భావం విని రాజు సంతోషించి యూసుఫ్‌ని గౌరవభావంతో ఒక ప్రత్యేక ప్రతినిధిని పంపించి పిలిపించాడు. దీన్నే 55వ వాక్యంలో “రసూల్”గా పేర్కొనటం జరిగింది. అబూ హురైరా (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) ఇలా పలికారు – “ఒకవేళ నేను యూసుఫ్ (అ) ఉన్నంత కాలం జైల్లో ఉండి నన్ను విడుదలచేసే ప్రసక్తే వస్తే నేను వెంటనే ఒప్పేసుకుంటాను.” (సహీహ్ బుఖారీ – హ.నెం. 6477)

యూసుఫ్ (అ) యొక్క ఈ సమాధానం వల్ల ఆయన గొప్పతనం, ఓర్పు, గాంభీర్యం వ్యక్తమవుతున్నాయి. తాను నిర్దోషి అని అందరికీ తెలిసిన తర్వాతనే జైలు నుంచి బయటికి రావటానికి సిద్ధమయ్యారు. ఈ విషయంలో యూసుఫ్ ఆ స్త్రీల గురించి ఎందుకు ప్రశ్నించారు? ఎందుకంటే,

(1) తనను చెరసాలలోకి పంపించడంలో ఆ స్త్రీల హస్తం కూడా ఉంది. తమ ఓటమి అవమానం భరించలేక వారు అసత్యపు ఆరోపణలు సంధించి ఉంటారు. ఈ కారణంగానే ఆయన్ని చెరసాలలో వేయటం జరిగింది.

(2) జులేఖా అందరి ముందు “అతను నిర్దోషి” అని, తనదే పొరపాటు అని ఒప్పుకుంది. సాక్ష్యాధారాల వల్ల కూడా యూసుఫ్ నిర్దోషి అని, ఆమెయే దోషి అని తేలింది. ఈ విషయంలో ఒక ప్రధానమయిన విషయం ఏమిటంటే, జులేఖా నేరం రుజువయిన వెంటనే రాజు ఇలా అన్నాడు, “యూసుఫ్ ఈ విషయాన్ని ఇంతటితో వదిలెయ్యి.” అంటే “దీన్ని గురించి ప్రచారం చేయకండి, దీనివల్ల నాకు చెడ్డపేరు వస్తుంది.” కాని తరువాత రాజు యూసుఫ్‌ను చెరసాలలో వేయించాడు. అయినా యూసుఫ్ రాజు ఉపకారాలను మరువలేదు. అందుకే అతని భార్య గురించి ప్రస్తావించి, అతన్ని సమాజంలో తలదించుకునేలా చేయటానికి ఇష్టపడలేదు. అందువల్లే చేతులు కోసుకున్న స్త్రీల గురించి ప్రస్తావించారు. కాని ఈ పరిస్థితిని గమనించిన రాజు భార్య, పొరపాటు అంతా తనదేనని, యూసుఫ్ నిర్దోషి అని ప్రకటించింది.

52 : నమ్మకద్రోహం, వాగ్దానభంగం, మోసం చాలా పెద్ద నేరాలు. అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు – ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు – “ప్రతి నమ్మకద్రోహి కొరకు తీర్పుదినం నాడు ఒక పతాకం పాతబడుతుంది. ఇంకా ఇలా ప్రకటించబడుతుంది – ఫలానా కుమారుడగు ఈ వ్యక్తి మోసగాడు.” (సహీహ్ బుఖారీ – హ.నెం. 6177)

وَمَآ اُبَرِّئُ نَفۡسِىۡ‌ۚ اِنَّ النَّفۡسَ لَاَمَّارَةٌ ۢ بِالسُّوۡٓءِ
اِلَّا مَا رَحِمَ رَبِّىۡ‌ؕ اِنَّ رَبِّىۡ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿53﴾
وَقَالَ الۡمَلِكُ ائۡتُوۡنِىۡ بِهٖۤ اَسۡتَخۡلِصۡهُ لِنَفۡسِىۡ‌ۚ
فَلَمَّا كَلَّمَهٗ قَالَ اِنَّكَ الۡيَوۡمَ لَدَيۡنَا مَكِيۡنٌ
اَمِيۡنٌ ﴿54﴾
قَالَ اجۡعَلۡنِىۡ عَلٰى خَزَآٮِٕنِ الۡاَرۡضِ‌ۚ اِنِّىۡ حَفِيۡظٌ
عَلِيۡمٌ ﴿55﴾
وَكَذٰلِكَ مَكَّنَّا لِيُوۡسُفَ فِى الۡاَرۡضِ‌ۚ يَتَبَوَّاُ
مِنۡهَا حَيۡثُ يَشَآءُ‌ؕ نُصِيۡبُ بِرَحۡمَتِنَا مَنۡ نَّشَآءُ
وَلَا نُضِيۡعُ اَجۡرَ الۡمُحۡسِنِيۡنَ ﴿56﴾
وَلَاَجۡرُ الۡاٰخِرَةِ خَيۡرٌ لِّـلَّذِيۡنَ اٰمَنُوۡا وَكَانُوۡا
يَتَّقُوۡنَ ﴿57﴾ ع 7 8 1
وَجَآءَ اِخۡوَةُ يُوۡسُفَ فَدَخَلُوۡا عَلَيۡهِ فَعَرَفَهُمۡ
وَهُمۡ لَهٗ مُنۡكِرُوۡنَ ﴿58﴾
وَلَمَّا جَهَّزَهُمۡ بِجَهَازِهِمۡ قَالَ ائۡتُوۡنِىۡ بِاَخٍ لَّـكُمۡ
مِّنۡ اَبِيۡكُمۡ‌ۚ اَلَا تَرَوۡنَ اَنِّىۡۤ اُوۡفِى الۡكَيۡلَ وَاَنَا
خَيۡرُ الۡمُنۡزِلِيۡنَ ﴿59﴾
فَاِنۡ لَّمۡ تَاۡتُوۡنِىۡ بِهٖ فَلَا كَيۡلَ لَـكُمۡ عِنۡدِىۡ وَلَا
تَقۡرَبُوۡنِ ﴿60﴾

(53) నేను నా మనస్సు నిర్దోషిత్వాన్ని చాటుకోవటం లేదు. మనసైతే చెడుకే ప్రేరేపిస్తూ ఉంటుంది, నా ప్రభువు కరుణించిన వారిని తప్ప. నిస్సందేహంగా నా ప్రభువు క్షమించేవాడూ, కరుణించేవాడూను. (54) రాజు ఇలా అన్నాడు : “అతనిని నా వద్దకు తీసుకురండి. నేను అతన్ని నా కోసం ప్రత్యేకించు కుంటాను.” యూసుఫ్ అతనితో మాట్లాడినపుడు అతను ఇలా అన్నాడు – “ఈనాడు మీకు మా వద్ద గౌరవప్రదమైన స్థానం ఉంది. మీరు విశ్వస నీయులు.” (55) యూసుఫ్ ఇలా అన్నాడు: “దేశంలోని ధాన్యాగారాల బాధ్యత నాకు అప్పగించండి. వాటిని నేను రక్షించగలను. ఆ పరిజ్ఞానం నాకు ఉంది.” (56) ఈ విధంగా మేము ఆ భూభాగంపై యూసుఫ్ కొరకు అధికార మార్గాన్ని సుగమం చేసాము. ఎక్కడ కోరితే అక్కడ ఉండే సౌలభ్యం కూడా ఇచ్చాము. మేము కోరిన వారికి మా కారుణ్యం ప్రసాదిస్తాము. సజ్జనుల ప్రతిఫలం మేము వృధాచేయము. (57) విశ్వసించి భయభక్తులతో వ్యవహరించేవారికి పరలోక ప్రతిఫలమే ఎంతో ఉత్తమమయినది. (58) యూసుఫ్ సోదరులు ఈజిప్టుకు వచ్చారు. అతని సమక్షంలో హాజరయ్యారు. అతను వారిని గుర్తుపట్టాడు. కాని వారు అతన్ని గుర్తుపట్టలేదు. (59) తరువాత అతను వారి సామాను సిద్ధం చేయించి, వారు బయలు దేరుతుండగా వారితో ఇలా అన్నాడు : “మీ మారు సోదరుడ్ని నా వద్దకు తీసుకురండి. నేను ఎలా కొలపాత్రను నింపి ఇస్తున్నానో, అతిథులను ఎంత చక్కగా సత్కరిస్తున్నానో మీరు చూడటం లేదా! (60) ఒకవేళ మీరు అతన్ని తీసుకురాకపోతే, మీకు నా వద్ద ధాన్యం లభించదు. మీరు నా దరిదాపులకు కూడా రావద్దు.”

(61) వారు ఇలా అన్నారు : "తండ్రిగారు అతన్ని పంపేలా మేము ప్రయత్నిస్తాము. తప్పకుండా చేస్తాము."

قَالُوۡا سَنُرَاوِدُ عَنۡهُ اَبَاهُ وَاِنَّا لَفٰعِلُوۡنَ ﴿61﴾

(62) యూసుఫ్ తన నౌకర్లకు ఇలా సంజ్ఞ చేసాడు : "వారు ధాన్యానికి బదులుగా ఇచ్చిన సొమ్మును మెల్లగా వాళ్ళ సామానులోనే పెట్టేయండి." వారు ఇంటికి చేరి, తిరిగి పొందిన తమ సొమ్మును గుర్తిస్తారనీ, తిరిగి రానూ రావచ్చుననీ."

وَقَالَ لِفِتۡيٰنِهِ اجۡعَلُوۡا بِضَاعَتَهُمۡ فِىۡ رِحَالِهِمۡ لَعَلَّهُمۡ يَعۡرِفُوۡنَهَاۤ اِذَا انۡقَلَبُوۡۤا اِلٰٓى اَهۡلِهِمۡ لَعَلَّهُمۡ يَرۡجِعُوۡنَ ﴿62﴾

(63) వారు తమ తండ్రి వద్దకు పోయి ఇలా అన్నారు, "నాన్నా! ఇక ముందు మనకు ధాన్యమివ్వడానికి ఆంక్ష విధించారు. అందువల్ల ధాన్యం తెచ్చేందుకు మీరు మా తమ్ముణ్ణి మాతో పాటు పంపండి. అతన్ని రక్షించే బాధ్యత మాది."

فَلَمَّا رَجَعُوۡۤا اِلٰٓى اَبِيۡهِمۡ قَالُوۡا يٰۤاَبَانَا مُنِعَ مِنَّا الۡـكَيۡلُ فَاَرۡسِلۡ مَعَنَاۤ اَخَانَا نَكۡتَلۡ وَاِنَّا لَهٗ لَحٰفِظُوۡنَ ﴿63﴾

(64) తండ్రి ఇలా అన్నాడు : "నేను అతని విషయంలో మిమ్మల్ని ఇంతకు ముందు అతని సోదరుని విషయంలో నమ్మినట్లుగానే నమ్మాలా? అల్లాహ్‌యే ఉత్తమ రక్షకుడు. ఆయనే అందరికంటే అధికంగా కరుణించేవాడు."

قَالَ هَلۡ اٰمَنُكُمۡ عَلَيۡهِ اِلَّا كَمَاۤ اَمِنۡتُكُمۡ عَلٰٓى اَخِيۡهِ مِنۡ قَبۡلُ ؕ فَاللّٰهُ خَيۡرٌ حٰفِظًا ۖ وَّهُوَ اَرۡحَمُ الرّٰحِمِيۡنَ ﴿64﴾

(65) తరువాత వారు తమ సంచులు విప్పగా, వారి సొమ్ము వారికి తిరిగి ఇవ్వబడినట్లు గమనించారు. అది చూసి వారు ఇలా అరిచారు, "నాన్నా! మనకింకేం కావాలి. చూడండి! మన సొమ్ము కూడా మనకు తిరిగి ఇవ్వబడింది. కనుక ఇక మేము వెళతాము. మా భార్యాబిడ్డల కొరకు ఆహార పదార్థాల్ని తీసుకువస్తాము. సోదరుణ్ని కూడా కాపాడుతాము. అదనంగా ఒక ఒంటె మోసే బరువు ధాన్యాన్ని కూడా తీసుకువస్తాము. ఇంత అదనపు ధాన్యం తేలికగా లభిస్తుంది."

وَلَمَّا فَتَحُوۡا مَتَاعَهُمۡ وَجَدُوۡا بِضَاعَتَهُمۡ رُدَّتۡ اِلَيۡهِمۡ ؕ قَالُوۡا يٰۤاَبَانَا مَا نَـبۡغِىۡ ؕ هٰذِهٖ بِضَاعَتُنَا رُدَّتۡ اِلَيۡنَا ۚ وَنَمِيۡرُ اَهۡلَنَا وَنَحۡفَظُ اَخَانَا وَنَزۡدَادُ كَيۡلَ بَعِيۡرٍ ؕ ذٰلِكَ كَيۡلٌ يَّسِيۡرٌ ﴿65﴾

(66) వారి తండ్రి ఇలా అన్నాడు : 'నేను అతన్ని మీ వెంట ఎంతమాత్రం పంపను – అతన్ని తప్పకుండా తిరిగి నా వద్దకు తీసుకువస్తామని అల్లాహ్‌పై ప్రమాణం చేస్తే తప్ప. మీరు దోపిడీకి గురయితే అది వేరే విషయం." వారు అతని ముందు ప్రమాణం చేసినప్పుడు అతను ఇలా అన్నాడు : "చూడండి! మన ఈ మాటలను అల్లాహ్ గమనిస్తున్నాడు."

قَالَ لَنْ أُرْسِلَهُ مَعَكُمْ حَتّٰى تُؤْتُوْنِ مَوْثِقًا مِّنَ
اللّٰهِ لَتَأْتُنَّنِيْ بِهٖۤ إِلَّآ أَنْ يُّحَاطَ بِكُمْ ۚ فَلَمَّآ اٰتَوْهُ
مَوْثِقَهُمْ قَالَ اللّٰهُ عَلٰى مَا نَقُوْلُ وَكِيْلٌ ﴿66﴾

(67) అతను ఇలా అన్నాడు : "కుమారులారా! ఒకే ద్వారం గుండా ప్రవేశించకండి. వివిధ ద్వారాల ద్వారా ప్రవేశించండి. కాని నేను అల్లాహ్ సంకల్పం నుండి మిమ్మల్ని కాపాడలేను. ఆయన ఆజ్ఞ తప్ప మరెవరిదీ చెల్లదు. నేను ఆయన్నే నమ్ముకున్నాను. నమ్మదలచుకున్నవారు ఆయన్నే నమ్ముకోవాలి."

وَقَالَ يٰبَنِيَّ لَا تَدْخُلُوْا مِنْۢ بَابٍ وَّاحِدٍ وَّادْخُلُوْا
مِنْ أَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ۗ وَمَآ أُغْنِيْ عَنْكُمْ مِّنَ اللّٰهِ
مِنْ شَيْءٍ ۗ إِنِ الْحُكْمُ إِلَّا لِلّٰهِ ۗ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ
وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ﴿67﴾

(68) వారు తమ తండ్రి ఆజ్ఞానుసారం ప్రవేశించినపుడు, అతని ఈ ముందు జాగ్రత్త చర్య అల్లాహ్ సంకల్పం ముందు దేనికీ పనికి రాకుండా పోయింది. యాఖూబ్ తన మనస్సులో ఉన్న సందేహాన్ని నివృత్తి చేసుకోవటానికి తన కృషి తాను చేసాడు. నిస్సందేహంగా అతను మేము నేర్పిన విద్య వల్ల జ్ఞాని అయ్యాడు. కాని చాలామంది యదార్థాన్ని తెలుసుకోరు.

وَلَمَّا دَخَلُوْا مِنْ حَيْثُ أَمَرَهُمْ أَبُوْهُمْ ۗ مَا كَانَ
يُغْنِيْ عَنْهُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ إِلَّا حَاجَةً فِيْ
نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ۗ وَإِنَّهٗ لَذُوْ عِلْمٍ لِّمَا
عَلَّمْنٰهُ وَلٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿68﴾ ع 8 11 2

యూసుఫ్ సూరా 53 – 68 వాక్యాల వివరణ:

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో యూసుఫ్ (అ) తన సోదరులతో ఇక ముందు ఆహార ధాన్యాల కొరకు వచ్చినపుడు మీ చిన్న సోదరుడు బిన్ యామీన్‌ని కూడా తీసుకురండనీ, లేకపోతే ఆహార ధాన్యాలు లభించవని అన్నారు. యూసుఫ్ సోదరులు బిన్ యామీన్‌ని తీసుకువస్తామని వాగ్దానం చేసి వెళ్ళారు. ఇపుడు ఈ వాక్యాల్లో యూసుఫ్ (అ) సోదరులు బిన్ యామీన్‌ను కూడా తీసుకువచ్చారు. అతను యూసుఫ్ (అ)కు సొంత తమ్ముడు, యూసుఫ్ (అ) అతన్ని తన వద్ద ఉంచుకోవాలని నిశ్చయించుకున్నారు. ఒక పథకం ప్రకారం రాజవంశ కొలపాత్రను బిన్ యామీన్ సామానుల్లో పెట్టించారు. ఇంకా ఎవరి వద్ద రాజవంశ కొలపాత్ర దొరికితే అతన్ని బంధించదని ప్రకటించారు. ఆ తరువాత అందరి సామాన్లు తనిఖీ చేయబడ్డాయి. అయితే బిన్ యామీన్ సామానుల్లో ఆ కొలపాత్ర దొరికింది. బిన్ యామీన్‌ను ఆపడం జరిగింది. తన సోదరుడు యూసుఫ్ (అ)తో హాయిగా ఉండసాగాడు.

وَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰۤى اِلَيْهِ اَخَاهُ قَالَ اِنِّىْۤ اَنَا اَخُوْكَ فَلَا تَبْتَئِسْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿69﴾

فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِىْ رَحْلِ اَخِيْهِ ثُمَّ اَذَّنَ مُؤَذِّنٌ اَيَّتُهَا الْعِيْرُ اِنَّكُمْ لَسٰرِقُوْنَ ﴿70﴾

قَالُوْا وَاَقْبَلُوْا عَلَيْهِمْ مَّاذَا تَفْقِدُوْنَ ﴿71﴾

قَالُوْا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَآءَ بِهٖ حِمْلُ بَعِيْرٍ وَّاَنَا بِهٖ زَعِيْمٌ ﴿72﴾

قَالُوْا تَاللّٰهِ لَقَدْ عَلِمْتُمْ مَّا جِئْنَا لِنُفْسِدَ فِى الْاَرْضِ وَمَا كُنَّا سٰرِقِيْنَ ﴿73﴾

(69) వారు యూసుఫ్ వద్దకు వెళ్ళినపుడు అతను తన సొంత తమ్ముణ్ణి వేరుగా (దగ్గరకు) పిలిపించుకున్నాడు. అతనితో ఇలా అన్నాడు : నేనే నీ అన్నయ్యను. వారు చేస్తూ ఉండిన పనులకు నీవు ఏమాత్రం విచారించకు. (70) తన సోదరుల సామాను బస్తాలను ఎత్తించే ఏర్పాట్లు చేస్తూ, యూసుఫే తన సొంత సోదరుని సామానులో తన పాత్రను పెట్టాడు. తరువాత ప్రకటించేవాడు ఇలా ప్రకటించాడు. "జనులారా! యదార్థంగా మీరు దొంగలు." (71) వారు వెనుకకు తిరిగి ఇలా అడిగారు : "మీ వస్తువేదైనా పోయిందా?"

(72) ఇలా అన్నారు : "రాజుగారి పాత్రపోయింది. దానిని తెచ్చిన వారికి ఒంటె బరువు ధాన్యం బహుమానంగా లభిస్తుంది. ఆ బాధ్యత నాది."

(73) ఆ సోదరులు ఇలా అన్నారు : "అల్లాహ్‌పై ప్రమాణం! మీకు బాగా తెలుసు. మేము ఈ దేశంలో సంక్షోభం సృష్టించటానికి రాలేదు. మేము దొంగతనాలు చేసే వాళ్ళము కాము."

53వ వాక్యం : యూసుఫ్ (అ) అల్లాహ్ ముందు తన వినయవిధేయతలను ప్రకటిస్తూ, నన్ను నేను నిర్దోషినని చాటుకోవటం లేదని, మనసు చెడు కొరకు ప్రేరేపిస్తూనే ఉంటుందని, అయితే అల్లాహ్ కరుణించిన వారు మాత్రం చెడు నుండి సురక్షితంగా ఉంటారని చెప్పారు. నా ప్రభువు క్షమించేవాడనీ, కరుణించేవాడని అన్నారు.

54 వ వాక్యం : మహా రాజు యూసుఫ్ (అ) నిర్దోషి అని తెలియగానే యూసుఫ్ (అ)ని తన వద్దకు తెమ్మని, తాను అతన్ని తన ఆస్థానంలో మంచి గౌరవస్థానాన్ని ఇస్తానని అన్నాడు.

55వ వాక్యం : ధాన్యాగారం అంటే ఆహార ధాన్యాలు నిలువ చేయబడి ఉండే గిడ్డంగులు. ఒక నిర్ణీత పరిమాణంలో ఆహార ధాన్యాలను ఖర్చు చేయడం, రాబోయే కరువు పరిస్థితులను ఎదుర్కొనే ఏర్పాట్లు చేయడం కోసం వాటి బాధ్యతలు తనకు అప్పగించమని అన్నారు. సాధారణ పరిస్థితుల్లో ఉన్నత స్థానాలు కోరడం ధర్మం కాదు. అయితే దేశాన్ని, ప్రజలను రక్షించే నిమిత్తం తనలో ఆ యోగ్యత, సమర్థత ఉందని భావించినపుడు కోరవచ్చును. మహారాజు కోరికపై ఆ శాఖ బాధ్యతను, యూసుఫ్ (అ) స్వీకరించారు. 'హఫీజ్' అంటే నేను దాన్ని కాపాడుతాను. సరైన విధంగా ఖర్చుచేస్తాను. 'అలీమ్' అంటే దాన్ని భద్రపరిచే జ్ఞానం నాకు ఉంది అని భావం.

యూసుఫ్ (అ) వారిని చూడగానే తండ్రి, సోదరుడు గుర్తుకొచ్చారు. ఇంటి పరిస్థితులన్నీ వారిని అడిగి తెలుసుకున్నారు. వారు తిరిగి వెళ్ళినపుడు ఇలా అన్నారు – మీ ప్రాంతంలో కరువు వ్యాపించింది. మీరు ఆహార ధాన్యాల కోసం ఈసారి వచ్చినపుడు బిన్ యామీన్‌ను తెస్తేనే ఆహార ధాన్యాలు ఇస్తాను అని అన్నారు.

(74) వారు ఇలా అన్నారు : "సరే, మీ మాట అసత్యమని తేలితే అప్పుడు అతని శిక్ష ఏమిటి?"

(75) వారు ఇలా అన్నారు : "వాడి శిక్ష, ఎవడి సామానులో అది దొరుకుతుందో అతడే తనకు శిక్షగా బానిసై ఉండాలి. అలాంటి దుర్మార్గులకు మేము విధించే శిక్ష ఇదే." (76) అప్పుడు యూసుఫ్ తన సొంత సోదరుని సంచి వెతికే ముందు ఇతర సోదరుల సంచులను వెతకటం ప్రారంభించాడు. తరువాత తన సోదరుని సంచి నుండి పోయిన వస్తువును బయటకు తీసాడు. ఈ విధంగా మేము యూసుఫ్‌కు మా యుక్తి ద్వారా సహాయం చేశాము. రాజధర్మం ప్రకారం తన సోదరుణ్ని బంధించటం అతనికి తగదు, ఒకవేళ అల్లాహ్‌యే అలా కోరితే తప్ప. మేము కోరిన వారికి ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాము. జ్ఞానులందరినీ మించిన జ్ఞాని ఒకడు ఉన్నాడు.

(77) సోదరులు ఇలా అన్నారు : "ఇతడు ఒకవేళ దొంగతనం చేస్తే, ఇతని సోదరుడు కూడా దొంగతనం చేసి ఉన్నాడు." యూసుఫ్ వారి మాటలను విని తన భావాలను అణచివేశాడు. నిజాన్ని వారి ముందు బహిర్గతం చేయలేదు. అయితే మనసులో మాత్రం ఇలా అనుకున్నాడు, "మీరు చాలా దుర్మార్గులు. నాపై మీరు మోపుతున్న అపనింద యొక్క వాస్తవం అల్లాహ్‌కు బాగా తెలుసు. (78) వారు ఇలా అన్నారు – "ఓ మహారాజా! ఇతని తండ్రి చాలా ముసలివాడు. ఇతనికి బదులు మీరు మాలో ఒకరిని ఉంచుకోండి. మేము మిమ్మల్ని మంచివారుగా చూస్తున్నాము." (79) యూసుఫ్ ఇలా అన్నాడు : "అల్లాహ్ రక్షించుగాక! ఎవరి వద్ద సొమ్ము దొరికిందో అతన్ని తప్ప ఇంకొకరిని మేము బంధించలేము. ఒకవేళ అలా చేస్తే మేము దుర్మార్గులమౌతాము.

قَالُوا فَمَا جَزَآؤُهُۥٓ إِن كُنتُمۡ كَٰذِبِينَ ﴿74﴾
قَالُوا جَزَآؤُهُۥ مَن وُجِدَ فِي رَحۡلِهِۦ فَهُوَ جَزَآؤُهُۥۚ
كَذَٰلِكَ نَجۡزِي ٱلظَّٰلِمِينَ ﴿75﴾

فَبَدَأَ بِأَوۡعِيَتِهِمۡ قَبۡلَ وِعَآءِ أَخِيهِ ثُمَّ
ٱسۡتَخۡرَجَهَا مِن وِعَآءِ أَخِيهِۚ كَذَٰلِكَ كِدۡنَا
لِيُوسُفَۖ مَا كَانَ لِيَأۡخُذَ أَخَاهُ فِي دِينِ ٱلۡمَلِكِ
إِلَّآ أَن يَشَآءَ ٱللَّهُۚ نَرۡفَعُ دَرَجَٰتٖ مَّن نَّشَآءُۗ
وَفَوۡقَ كُلِّ ذِي عِلۡمٍ عَلِيمٞ ﴿76﴾

قَالُوٓا إِن يَسۡرِقۡ فَقَدۡ سَرَقَ أَخٞ لَّهُۥ مِن قَبۡلُۚ
فَأَسَرَّهَا يُوسُفُ فِي نَفۡسِهِۦ وَلَمۡ يُبۡدِهَا لَهُمۡۚ
قَالَ أَنتُمۡ شَرّٞ مَّكَانٗاۖ وَٱللَّهُ أَعۡلَمُ بِمَا
تَصِفُونَ ﴿77﴾

قَالُوا يَٰٓأَيُّهَا ٱلۡعَزِيزُ إِنَّ لَهُۥٓ أَبٗا شَيۡخٗا كَبِيرٗا فَخُذۡ
أَحَدَنَا مَكَانَهُۥٓۖ إِنَّا نَرَىٰكَ مِنَ ٱلۡمُحۡسِنِينَ ﴿78﴾

قَالَ مَعَاذَ ٱللَّهِ أَن نَّأۡخُذَ إِلَّا مَن وَجَدۡنَا مَتَٰعَنَا
عِندَهُۥٓ إِنَّآ إِذٗا لَّظَٰلِمُونَ ﴿79﴾ ع 9 11 3

(80) వారు యూసుఫ్ పట్ల నిరాశచెంది, ఒక మూలకు పోయి పరస్పరం సంప్రదించుకున్నారు. వారిలో అందరికంటే పెద్దవాడు ఇలా అన్నాడు : “మీ తండ్రి అల్లాహ్ పేరు మీద మీచేత ప్రమాణం చేయించుకున్న విషయం మీకు తెలియదా? లోగడ యూసుఫ్ విషయంలో మీరు చేసింది కూడా మీకు తెలుసు. ఇప్పుడు నేను మాత్రం ఇక్కడి నుండి వెళ్ళను. నా తండ్రి నాకు అనుమతి ఇవ్వనంత వరకు లేదా అల్లాహ్‌యే నా విషయంలో తీర్పు చెయ్యనంతవరకు.

(81) మీరు వెళ్ళి మీ తండ్రితో ఇలా అనండి : “తండ్రీ! మీ కుమారుడు దొంగతనం చేశాడు. మేము అతను దొంగతనం చేస్తూ ఉండగా చూడలేదు. మాకు తెలిసిన విషయమే మేము చెబుతున్నాము. అగోచర విషయాల్ని మేము చూడలేము కదా!” (82) మేము బసచేసిన నగరంలోని వారిని అడిగి మీరు తెలుసుకోండి. మేము కలిసి తిరుగు ప్రయాణం చేసిన బిడారును కనుక్కోండి. నిస్సందేహంగా మేము సత్యమే పలుకుతున్నాము.” (83) వారి తండ్రి ఈ గాథను విని ఇలా అన్నాడు : “అసలు మీ దుష్ట మనస్సులు మీచేత మరొక ఘోరకార్యాన్ని చేయించాయి. సరే, ఉత్తమ రీతిలో సహనం వహిస్తాను. అల్లాహ్ వారందరిని తెచ్చి నాతో కలుపుట జరగవచ్చుకదా! ఆయన సర్వమూ తెలిసినవాడు, వివేకవంతుడూను.” (84) తరువాత అతను వారి వైపు నుండి తన ముఖాన్ని త్రిప్పుకొని కూర్చుండిపోయాడు. “ఆహ్! యూసుఫ్” అంటూ వాపోయాడు. దుఃఖంతో కృంగిపోయాడు. అతని నేత్రాలు తెల్లగా పాలి పోయాయి.

فَلَمَّا اسْتَيْـَٔسُوْا مِنْهُ خَلَصُوْا نَجِيًّا ؕ قَالَ
كَبِيْرُهُمْ اَلَمْ تَعْلَمُوْۤا اَنَّ اَبَاكُمْ قَدْ اَخَذَ
عَلَيْكُمْ مَّوْثِقًا مِّنَ اللّٰهِ وَمِنْ قَبْلُ مَا فَرَّطْتُّمْ
فِىْ يُوْسُفَ ۚ فَلَنْ اَبْرَحَ الْاَرْضَ حَتّٰى يَاْذَنَ لِىْۤ
اَبِىْۤ اَوْ يَحْكُمَ اللّٰهُ لِىْ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿80﴾

اِرْجِعُوْۤا اِلٰۤى اَبِيْكُمْ فَقُوْلُوْا يٰۤاَبَانَاۤ اِنَّ ابْنَكَ
سَرَقَ ۚ وَمَا شَهِدْنَاۤ اِلَّا بِمَا عَلِمْنَا وَمَا كُنَّا
لِلْغَيْبِ حٰفِظِيْنَ ﴿81﴾

وَسْـَٔلِ الْقَرْيَةَ الَّتِىْ كُنَّا فِيْهَا وَالْعِيْرَ الَّتِىْۤ
اَقْبَلْنَا فِيْهَا ؕ وَاِنَّا لَصٰدِقُوْنَ ﴿82﴾

قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ اَنْفُسُكُمْ اَمْرًا ؕ فَصَبْرٌ
جَمِيْلٌ ؕ عَسَى اللّٰهُ اَنْ يَّاْتِيَنِىْ بِهِمْ جَمِيْعًا ؕ اِنَّهٗ
هُوَ الْعَلِيْمُ الْحَكِيْمُ ﴿83﴾

وَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ يٰۤاَسَفٰى عَلٰى يُوْسُفَ
وَابْيَضَّتْ عَيْنٰهُ مِنَ الْحُزْنِ فَهُوَ كَظِيْمٌ ﴿84﴾

(85) కొడుకులు ఇలా అన్నారు : “అల్లాహ్ సాక్షి! మీరు ఒక్క యూసుఫ్‌నే జ్ఞాపకం చేసుకుంటూ ఉంటారు. చివరకు అతని పట్ల దుఃఖంతోనే కృంగిపోతారు. లేదా మీ ప్రాణాన్ని తీసుకుంటారు.
(86) అతను ఇలా అన్నాడు : “నేను నా ఆందోళనను గురించి, నా ఆవేదనను గురించి అల్లాహ్‌కే ఫిర్యాదు చేసుకుంటాను. అల్లాహ్ గురించి నాకు తెలిసినట్లు మీకెవరికీ తెలియదు. (87) కుమారులారా! వెళ్ళి యూసుఫ్ గురించీ, అతని సోదరుని గురించీ దర్యాప్తుచేయండి. అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశచెందకండి. ఆయన కారుణ్యం పట్ల కేవలం అవిశ్వాసులే నిరాశచెందుతారు.” (88) వారు యూసుఫ్ వద్దకు వెళ్ళి ఇలా విన్నవించుకున్నారు : “ఓ మహారాజా! మేము, మా కుటుంబము పెద్ద ఆపదకు గురిఅయ్యాము. మేము కొద్ది సొమ్మును మాత్రమే తీసుకొని వచ్చాము. దయచేసి మీరు మాకు ధాన్యాన్ని పూర్తిగా ఇప్పించండి. మాకు దానం చేయండి. దానం చేసేవారికి అల్లాహ్ ప్రతిఫలం ప్రసాదిస్తాడు.” (89) అతను ఇలా అన్నాడు : “అజ్ఞానంలో మీరు యూసుఫ్ పట్ల, అతని సోదరుని పట్ల ఎలా ప్రవర్తించారో మీకు తెలుసా?” (90) వారు ఉలిక్కిపడి “ఆఁ నీవు యూసుఫ్‌వా?” అని అన్నారు. అతను ఇలా అన్నాడు : “అవును, నేనే యూసుఫ్‌ను, ఇతడు నా సోదరుడు, మాపై అల్లాహ్ దయచూపాడు. వాస్తవం ఏమిటంటే భయభక్తులతో, ఓర్పుతో మెలిగే సజ్జనుల ప్రతిఫలాన్ని అల్లాహ్ వృధా కానివ్వడు. (91) వారు ఇలా అన్నారు : “అల్లాహ్ సాక్షి! అల్లాహ్ మాకంటే నీకు అధికంగా ఔన్నత్యం ప్రసాదించాడు. మేము నిజంగానే దోషులం.”

قَالُوا تَاللّٰهِ تَفْتَؤُا تَذْكُرُ يُوسُفَ حَتّٰى تَكُونَ حَرَضًا اَوْ تَكُونَ مِنَ الْهٰلِكِينَ ﴿85﴾

قَالَ اِنَّمَآ اَشْكُوا بَثِّيْ وَحُزْنِيْٓ اِلَى اللّٰهِ وَاَعْلَمُ مِنَ اللّٰهِ مَا لَا تَعْلَمُونَ ﴿86﴾

يٰبَنِيَّ اذْهَبُوا فَتَحَسَّسُوا مِنْ يُوسُفَ وَاَخِيهِ وَلَا تَايْـَٔسُوا مِنْ رَّوْحِ اللّٰهِ ؕ اِنَّهٗ لَا يَايْـَٔسُ مِنْ رَّوْحِ اللّٰهِ اِلَّا الْقَوْمُ الْكٰفِرُونَ ﴿87﴾

فَلَمَّا دَخَلُوا عَلَيْهِ قَالُوا يٰٓاَيُّهَا الْعَزِيزُ مَسَّنَا وَاَهْلَنَا الضُّرُّ وَجِئْنَا بِبِضَاعَةٍ مُّزْجٰىةٍ فَاَوْفِ لَنَا الْكَيْلَ وَتَصَدَّقْ عَلَيْنَا ؕ اِنَّ اللّٰهَ يَجْزِي الْمُتَصَدِّقِينَ ﴿88﴾

قَالَ هَلْ عَلِمْتُمْ مَّا فَعَلْتُمْ بِيُوسُفَ وَاَخِيهِ اِذْ اَنْتُمْ جٰهِلُونَ ﴿89﴾

قَالُوٓا ءَاِنَّكَ لَاَنْتَ يُوسُفُ ؕ قَالَ اَنَا يُوسُفُ وَهٰذَآ اَخِيْ ؗ قَدْ مَنَّ اللّٰهُ عَلَيْنَا ؕ اِنَّهٗ مَنْ يَّتَّقِ وَيَصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيعُ اَجْرَ الْمُحْسِنِينَ ﴿90﴾

قَالُوا تَاللّٰهِ لَقَدْ اٰثَرَكَ اللّٰهُ عَلَيْنَا وَاِنْ كُنَّا لَخٰطِئِينَ ﴿91﴾

قَالَ لَا تَثْرِيبَ عَلَيْكُمُ الْيَوْمَ ۖ يَغْفِرُ اللَّهُ
لَكُمْ ۖ وَهُوَ أَرْحَمُ الرَّاحِمِينَ ﴿٩٢﴾

اذْهَبُوا بِقَمِيصِي هَٰذَا فَأَلْقُوهُ عَلَىٰ وَجْهِ أَبِي يَأْتِ
بَصِيرًا وَأْتُونِي بِأَهْلِكُمْ أَجْمَعِينَ ﴿٩٣﴾ 10 ع 14 4

(92) అతను ఇలా అన్నాడు : "ఈనాడు మీపై ఎలాంటి ఆరోపణా లేదు. అల్లాహ్ మిమ్మల్ని క్షమించుగాక! ఆయన అందరికంటే అధికంగా కరుణించేవాడు. (93) ఈ నా చొక్కాను తీసుకువెళ్ళి నా తండ్రి ముఖంపై వేయండి. ఆయనకు తిరిగి చూపు వస్తుంది. మీ కుటుంబ సభ్యులందరినీ తీసుకొని నా వద్దకు రండి."

69 – 93 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో యూసుఫ్ (అ) తన తమ్ముణ్ణి తన వద్ద ఉంచుకున్నారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో యూసుఫ్ (అ) తల్లిదండ్రులు ఈజిప్టు వచ్చారు. అప్పుడు యూసుఫ్ (అ) సింహాసనంపై కూర్చొని ఉన్నారు. అప్పుడు తల్లిదండ్రులు, సోదరులు అతనికి సాష్టాంగ ప్రణామం చేసారు. బాల్యంలో చూసిన స్వప్నం ఇప్పుడు నెరవేరింది.

69వ వాక్యం : యాఖూబ్ (అ) బిన్ యామీన్ పట్ల శ్రద్ధ చూపేవారు, ఎంతో ప్రేమగా చూసుకొనేవారు. అందువల్ల అతని సోదరులు అతని పట్ల కూడా ఈర్ష్యకు గురయ్యారు. ప్రయాణంలో కూడా అతన్ని హింసించి ఉంటారు. ఇవన్నీ బిన్ యామీన్ తెలిపి ఉంటాడు. అందువల్ల యూసుఫ్ (అ) అతన్ని అయిందేదో అయింది. ఇప్పుడు ఎటువంటి విచారం లేదు అని ఓదార్చారు.

70వ వాక్యం : యూసుఫ్ (అ) పథకం ప్రకారం అతని సేవకులు లేదా అతనే బిన్ యామీన్ సంచిలో ఆ పాత్రను పెట్టి ఉంచారు.

72వ వాక్యం : అంటే రత్నాలు, వజ్రాలు పొదిగివున్న నీళ్ళు త్రాగే పాత్ర. వీరు రాజభటులు అయి ఉంటారు. వీరే ఆ కప్పు పోయిందని దాన్ని తెచ్చి ఇచ్చేవారికి ఒంటె బరువంత ఆహారధాన్యాలు ఇవ్వటం జరుగుతుందని ప్రకటించారు.

75వ వాక్యం : రాజభటులు 'మీ సంచుల్లో ఆ పాత్ర దొరికితే ఏ శిక్ష' అని ప్రశ్నించారు. అప్పుడు సోదరులు "ఎవరివద్ద దొరికితే వారిని మీ వద్ద ఉంచుకోండి" యాఖూబ్ (అ) షరీఅత్‌లో ఈ ఆదేశమే ఉండేది.

76వ వాక్యం : అయితే ఈజిప్టు చట్టం ప్రకారం దొంగను జైల్లో వేసేవారు. యూసుఫ్ (అ) సోదరులే శిక్షను నిర్ణయించేటట్టు అల్లాహ్ పథకం వేశాడు. అందువల్ల సంచుల తనిఖీ కూడా సోదరుల నుండే ప్రారంభమైంది. ఈ విధంగా బిన్ యామీన్ తన సొంత సోదరుని వద్ద గౌరవంగా సుఖంగా ఉన్నారు. జరిగినదంతా అల్లాహ్ ఆజ్ఞానుసారమే జరిగింది. ఆ తరువాత అల్లాహ్ (త) యూసుఫ్‌ని గౌరవించిన విధంగానే ఎవరిని కోరితే వారికి ఉన్నత స్థానాలు ప్రసాదిస్తాడని, ఇంకా జ్ఞానంలో ఒకర్ని మించినవారు ఒకరు ఉన్నారనీ తెలియజేశాడు. అయితే హసన్ బస్రీ (ర) ఈ పరంపర అల్లాహ్ వద్దకు వెళ్ళి ఆగిపోతుందని ఎందుకంటే అల్లాహ్ అన్నీ తెలిసినవాడనీ, అల్లాహ్ జ్ఞానం అంతులేనిదని వ్యాఖ్యానించారు. (తైసీరుర్రహ్మాన్).

77వ వాక్యం : బిన్ యామీన్ సంచి నుండి పాత్ర దొరికిన తరువాత అతని సోదరులు ఇది మా పనికాదని, మేము వాడిని మంచివాడుగా భావించేవారమని, అతను దొంగతనం చేస్తే ఆశ్చర్యపడనవసరం లేదని, అంతకుముందు వాడి అన్న కూడా దొంగతనం చేసాడని అన్నారు. ఈ విధంగా యూసుఫ్ (అ)పై ఒక అపనింద వేయబడింది.

అయితే దీన్ని విని యూసుఫ్ (అ) తన మనసులోనే బాధపడ్డారు, ఏమాత్రం బహిర్గతం చేయలేదు. నాపై అసత్యపు అభాండాలు వేస్తున్నారు. ఇవన్నీ అల్లాహ్‌కు తెలుసు అని బాధపడ్డారు.

80వ వాక్యం : అందరికంటే పెద్ద సోదరునికి విషయాలన్నీ గుర్తుకురాసాగాయి. యూసుఫ్ (అ)ని బావిలో పడవెయ్యడం, తండ్రిగారు చింతించి దుఃఖానికి గురికావడం, సోదరుల నిర్ణయం, తండ్రి నచ్చచెప్పడం – అందువల్ల తిరిగి వెళ్ళటానికి నిరాకరించాడు. పెద్దవాడు తండ్రిని ఎదుర్కొనే శక్తిలేక తండ్రిగారు ఈ విషయం గురించి విచారించి తనకు వచ్చే అనుజ్ఞ ఇచ్చే వరకు లేదా అల్లాహ్ నా విషయంలో తీర్పు చేయనంత వరకు నేను రాను అని అన్నాడు.

81వ వాక్యం : తండ్రి వద్దకు వెళ్ళమని, అతనికి జరిగినదంతా వివరించమని బిన్ యామీన్‌పై అభియోగం మోపబడిందని ఆ పాత్ర అతని సంచిలో నుండి దొరికిందని, అందువల్లే మేము సాక్ష్యం ఇస్తున్నామని, అయితే మేము అగోచర విషయాల జ్ఞానం లేనివారమని, వాస్తవం ఏమిటో మాకు తెలియదని పెద్దవాడు తన సోదరులతో అన్నాడు.

83వ వాక్యం : బిన్ యామీన్ గురించి తెలుసుకున్న తరువాత ఇప్పుడు నాకు సహనం వహించడమే సరైనది అని తండ్రి యాఖూబ్ (అ) అన్నారు. ఎందుకంటే యాఖూబ్ (అ) దైవప్రవక్త. ఇదే ఆయనకు తగినది. అనస్ బిన్ మాలిక్ (రజి) ఇలా ఉల్లేఖించారు : ప్రవక్త (స) ఇలా బోధించారు – సహనం అంటే మొట్టమొదటి దెబ్బకు మనిషి దుఃఖాన్ని మౌనంగా భరించాలి." (బుఖారీ, ముస్లిమ్)

ఆప్తులను కోల్పోవడం వల్ల, దుఃఖానికి గురికావడం తప్పు కాదు. మనిషి పెడబొబ్బలు పెట్టటం, బట్టలు చింపుకొని ఆవేశపూరిత మాటలు పలకటం సహనానికి, నిలకడకు వ్యతిరేకం, నిషిద్ధం. ప్రవక్త (స) తన కుమారుడు ఇబ్రాహీం మరణంపై ఇలా అన్నారు – "కళ్ళు అశ్రువులు ప్రవహింపజేస్తాయి. మరియు మనస్సు దుఃఖంతో నిండి ఉంది. అయితే అల్లాహ్ ఆగ్రహావేశానికి గురిచేసే ఎటువంటి మాటను మేము పలకము. ఇంకా ఓ ఇబ్రాహీమ్! నీవు మానుండి దూరమయినందుకు దుఃఖిస్తున్నాము."

85 – 86 వాక్యాలు : యాఖూబ్ (అ) పరిస్థితి చూసి అతని కుమారులు చాలా చింతించేవారు. రోజు రోజుకు ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది. అప్పుడు కుమారులు యాఖూబ్ (అ)తో, మీరు యూసుఫ్ గురించి ఆలోచిస్తూ మిమ్మల్ని మీరు నాశనం చేసుకుంటారనిపిస్తుంది అని నిష్ఠూరంగా అన్నారు. అప్పుడు, "నేను నా దుఃఖాన్ని ఇతరులెవ్వరితో కాక కేవలం అల్లాహ్‌కే తెలియజేసుకుంటున్నాను, ఆయన సన్నిధిలో ప్రార్థిస్తున్నాను. ఆయననే మొరపెట్టుకుంటున్నాను" అని, యాఖూబ్ (అ) అన్నారు. అందువల్ల నన్ను నా మానాన వదలిపెట్టండి. నాకు తెలిసినవి మీకు తెలియవు. యూసుఫ్ (అ) బ్రతికి ఉన్నాడని నాకు తెలుసు. అతని స్వప్నం సత్యమైనది. అల్లాహ్ తప్పకుండా మీ ఇద్దరినీ కలుపుతాడని ఆశిస్తున్నాను. సాధారణంగా సహనంతో పాటు బాధలు కూడా పెరుగుతూపోతే మంచిరోజులు దగ్గర పడతాయి.

87వ వాక్యం : ఆయన తన కుమారునితో ఈజిప్టు వెళ్లమని, యూసుఫ్, బిన్ యామీన్‌ల గురించి ఆచూకీ తెలుసుకోమని చెప్పారు. అయితే అల్లాహ్ కారుణ్యం నుండి నిరాశచెందవద్దని, ఎందుకంటే విశ్వాసులు అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశచెందరని కూడా అన్నారు.

88 – 93 వాక్యాలు : ఒకవైపు పరిస్థితి ఇలా ఉంది. రెండవ వైపు కరువు కాటకాలు తీవ్రతరం అవసాగాయి. ఆ తరువాత సోదరులు ఈజిప్టు వచ్చి యూసుఫ్ (అ)కి కరువు కాటకాల తీవ్రతను గురించి తెలిపి ఆహార ధాన్యాలు కోరారు. ఈ పరిస్థితులన్నీ చూసి తన సోదరులు తన ముందు అర్థిస్తున్నారని భావించి, సోదరప్రేమ కట్టలు త్రెంచుకుంది. అప్పుడు తనను తాను బహిర్గతం చేసుకున్నారు. "అజ్ఞానంలో యూసుఫ్‌కు మీరు ఏం చేసారో గుర్తుందా?" అని

وَلَمَّا فَصَلَتِ الْعِيْرُ قَالَ اَبُوْهُمْ اِنِّیْ لَاَجِدُ رِیْحَ
یُوْسُفَ لَوْلَاۤ اَنْ تُفَنِّدُوْنِ ﴿94﴾

(94) ఇక్కడ ఈ బిడారు బయలుదేరినప్పుడు, అక్కడ వారి తండ్రి ఇలా అన్నాడు : "నేను యూసుఫ్ సువాసన పొందుతున్నాను. ముసలితనం వల్ల నా మతి చలించిందని మీరు అనుకోవచ్చు."

قَالُوْا تَاللّٰهِ اِنَّكَ لَفِیْ ضَلٰلِكَ الْقَدِیْمِ ﴿95﴾

(95) అతని ఇంటివారు ఇలా అన్నారు : "అల్లాహ్ తోడు! మీరు ఇంకా మీ పాత పిచ్చిలోనే పడి ఉన్నారు."

فَلَمَّاۤ اَنْ جَآءَ الْبَشِیْرُ اَلْقٰىهُ عَلٰى وَجْهِهٖ فَارْتَدَّ
بَصِیْرًا ۚ قَالَ اَلَمْ اَقُلْ لَّكُمْ ۚۙ اِنِّیْۤ اَعْلَمُ مِنَ
اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿96﴾

(96) తరువాత శుభవార్త నిచ్చువాడు వచ్చి యూసుఫ్ చొక్కాను యాఖూబ్ ముఖంపై వేశాడు. అకస్మాత్తుగా ఆయనకు మళ్ళీ దృష్టి వచ్చింది. అప్పుడు అతను ఇలా అన్నాడు : "నేను మీకు చెప్పలేదా? మీకు తెలియంది అల్లాహ్ తరఫు నుండి నాకు తెలుసు అని."

قَالُوْا یٰۤاَبَانَا اسْتَغْفِرْ لَنَا ذُنُوْبَنَاۤ اِنَّا كُنَّا
خٰطِـِٕیْنَ ﴿97﴾

(97) అందరూ ఇలా అన్నారు : "నాన్నా! మా పాపాలను క్షమించవలసిందిగా మీరు అల్లాహ్‌ను ప్రార్థించండి. మేము నిజంగానే దోషులము."

قَالَ سَوْفَ اَسْتَغْفِرُ لَكُمْ رَبِّیْ ؕ اِنَّهٗ هُوَ الْغَفُوْرُ
الرَّحِیْمُ ﴿98﴾

(98) అతను ఇలా అన్నాడు : "మిమ్ములను క్షమించవలసిందిగా నేను నా ప్రభువును అర్థిస్తాను. ఆయన అమితంగా క్షమించేవాడూ, కరుణించే వాడూను.

فَلَمَّا دَخَلُوْا عَلٰى یُوْسُفَ اٰوٰۤى اِلَیْهِ اَبَوَیْهِ وَقَالَ
ادْخُلُوْا مِصْرَ اِنْ شَآءَ اللّٰهُ اٰمِنِیْنَ ؕ ﴿99﴾

(99) తరువాత వారు యూసుఫ్ వద్దకు వెళ్ళినపుడు, అతను తన తల్లిదండ్రులను తన వద్ద కూర్చో పెట్టుకున్నాడు. ఇలా అన్నాడు – "ఇక పట్టణంలోకి పదండి. అల్లాహ్ తలిస్తే మీరు సుఖ శాంతులతో జీవిస్తారు.

ప్రశ్నించారు. సోదరులు ఒక్కసారి అదిరిపోయి మహారాజు యూసుఫ్ దీనిని గురించి ఎందుకు ప్రశ్నిస్తున్నారు అని ఆలోచించి యూసుఫ్ వైపు వింతగా చూస్తూ, "నువ్వేనా యూసుఫ్?" అని అన్నారు. ఖుర్ఆన్ ఈ డ్రామానంతా రెండు వాక్యాల్లో వివరించింది. ఆనాడు యూసుఫ్ మరణ వార్త ఒక చొక్కా ద్వారా ఇవ్వబడింది. ఇప్పుడు అతడు సజీవంగా ఉన్నాడనే శుభవార్త కూడా చొక్కా ద్వారానే ఇవ్వబడుతుంది. (తర్జుమానుల్ ఖుర్ఆన్).

وَرَفَعَ اَبَوَيۡهِ عَلَى الۡعَرۡشِ وَخَرُّوۡا لَهٗ سُجَّدًا ۚ
وَقَالَ يٰۤاَبَتِ هٰذَا تَاۡوِيۡلُ رُءۡيَاىَ مِنۡ قَبۡلُ قَدۡ
جَعَلَهَا رَبِّىۡ حَقًّا ؕ وَقَدۡ اَحۡسَنَ بِىۡۤ اِذۡ اَخۡرَجَنِىۡ
مِنَ السِّجۡنِ وَجَآءَ بِكُمۡ مِّنَ الۡبَدۡوِ مِنۡۢ بَعۡدِ اَنۡ
نَّزَغَ الشَّيۡطٰنُ بَيۡنِىۡ وَبَيۡنَ اِخۡوَتِىۡ ؕ اِنَّ رَبِّىۡ
لَطِيۡفٌ لِّمَا يَشَآءُ ؕ اِنَّهٗ هُوَ الۡعَلِيۡمُ
الۡحَكِيۡمُ ﴿100﴾
رَبِّ قَدۡ اٰتَيۡتَنِىۡ مِنَ الۡمُلۡكِ وَعَلَّمۡتَنِىۡ مِنۡ
تَاۡوِيۡلِ الۡاَحَادِيۡثِ ۚ فَاطِرَ السَّمٰوٰتِ
وَالۡاَرۡضِ ۚ اَنۡتَ وَلِىّٖ فِى الدُّنۡيَا وَالۡاٰخِرَةِ ۚ
تَوَفَّنِىۡ مُسۡلِمًا وَّاَلۡحِقۡنِىۡ بِالصّٰلِحِيۡنَ ﴿101﴾
ذٰلِكَ مِنۡ اَنۡۢبَآءِ الۡغَيۡبِ نُوۡحِيۡهِ اِلَيۡكَ ۚ وَمَا
كُنۡتَ لَدَيۡهِمۡ اِذۡ اَجۡمَعُوۡۤا اَمۡرَهُمۡ وَهُمۡ
يَمۡكُرُوۡنَ ﴿102﴾
وَمَاۤ اَكۡثَرُ النَّاسِ وَلَوۡ حَرَصۡتَ
بِمُؤۡمِنِيۡنَ ﴿103﴾
وَمَا تَسۡـَٔـلُهُمۡ عَلَيۡهِ مِنۡ اَجۡرٍ ؕ اِنۡ هُوَ اِلَّا ذِكۡرٌ
لِّلۡعٰلَمِيۡنَ ﴿104﴾ ع 11 11 5
وَكَاَيِّنۡ مِّنۡ اٰيَةٍ فِى السَّمٰوٰتِ وَالۡاَرۡضِ يَمُرُّوۡنَ
عَلَيۡهَا وَهُمۡ عَنۡهَا مُعۡرِضُوۡنَ ﴿105﴾

(100) అతను తన తల్లిదండ్రులను తన చేతులతో ఎత్తుకొని సింహాసనం మీద తనతో కూర్చో బెట్టుకున్నాడు. అందరూ అతని ముందు అప్రయత్నంగా సజ్దాలో పడిపోయారు. యూసుఫ్ ఇలా అన్నాడు : "తండ్రీ! నేను పూర్వం కన్న కలకు ఇదీ పరమార్థం. నా ప్రభువు దానిని నిజం చేశాడు. అంతా ఆయన దయ! ఆయన నన్ను కారాగారం నుండి బయటకు తీసాడు, మిమ్మల్ని ఎడారి నుండి తీసుకొనివచ్చి నాతో కలిపాడు. వాస్తవానికి షైతాను నాకూ, నా సహోదరులకు మధ్య కలహాన్ని సృష్టించాడు. యదార్థం ఏమిటంటే, నా ప్రభువు ఎవరూ గ్రహించలేని యుక్తుల ద్వారా తన సంకల్పాన్ని నెరవేరుస్తాడు. నిస్సందేహంగా ఆయన అన్నీ తెలిసినవాడూ, వివేకవంతుడూను. (101) నా ప్రభూ! నీవు నాకు అధికారాన్ని ప్రసాదించావు. మాటల పరమార్థాన్నీ నేర్పావు. భూమ్యాకాశాల నిర్మాతా! నీవే ఇహంలోనూ, పరంలోనూ నాకు సంరక్షకుడవు. ముస్లిమ్‌గానే నాకు చావు ప్రసాదించు. ఇంకా నన్ను సజ్జనుల్లో చేర్చు. (102) ఓ ప్రవక్తా! ఈ గాథ అగోచర విషయాలలోనిది. దానిని మేము నీకు వహీ ద్వారా తెలియజేస్తున్నాము. యూసుఫ్ సోదరులు పరస్పరం సంప్రదించి కుట్ర పన్నినపుడు నీవు వారి వద్ద లేవుకదా! (103) నీవు ఎంతగా అభిలషించినా వీరిలో చాలా మంది విశ్వసించరు. (104) వాస్తవంగా నీవు ఈ సేవకు వారి నుండి ఏ విధమైన ప్రతిఫలాన్నీ కోరటం లేదు. ప్రపంచ ప్రజలందరికీ ఇది ఒక హితబోధ.

(105) భూమ్యాకాశాల్లో ఎన్నో సూచనలు ఉన్నాయి, కాని వారు వాటిని చూస్తూ పోతూ ఉంటారు. ఏ మాత్రం గమనించరు.

وَمَا يُؤْمِنُ أَكْثَرُهُمْ بِاللَّهِ إِلَّا وَهُمْ
مُشْرِكُونَ ﴿106﴾
أَفَأَمِنُوا أَنْ تَأْتِيَهُمْ غَاشِيَةٌ مِنْ عَذَابِ اللَّهِ أَوْ
تَأْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً وَهُمْ لَا يَشْعُرُونَ ﴿107﴾
قُلْ هَٰذِهِ سَبِيلِي أَدْعُو إِلَى اللَّهِ ۚ عَلَىٰ بَصِيرَةٍ أَنَا
وَمَنِ اتَّبَعَنِي ۖ وَسُبْحَانَ اللَّهِ وَمَا أَنَا مِنَ
الْمُشْرِكِينَ ﴿108﴾
وَمَا أَرْسَلْنَا مِنْ قَبْلِكَ إِلَّا رِجَالًا نُوحِي إِلَيْهِمْ
مِنْ أَهْلِ الْقُرَىٰ ۗ أَفَلَمْ يَسِيرُوا فِي الْأَرْضِ
فَيَنْظُرُوا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِينَ مِنْ
قَبْلِهِمْ ۗ وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ لِلَّذِينَ اتَّقَوْا ۗ
أَفَلَا تَعْقِلُونَ ﴿109﴾
حَتَّىٰ إِذَا اسْتَيْأَسَ الرُّسُلُ وَظَنُّوا أَنَّهُمْ قَدْ
كُذِبُوا جَاءَهُمْ نَصْرُنَا فَنُجِّيَ مَنْ نَشَاءُ ۖ وَلَا
يُرَدُّ بَأْسُنَا عَنِ الْقَوْمِ الْمُجْرِمِينَ ﴿110﴾
لَقَدْ كَانَ فِي قَصَصِهِمْ عِبْرَةٌ لِأُولِي الْأَلْبَابِ ۗ
مَا كَانَ حَدِيثًا يُفْتَرَىٰ وَلَٰكِنْ تَصْدِيقَ الَّذِي
بَيْنَ يَدَيْهِ وَتَفْصِيلَ كُلِّ شَيْءٍ وَهُدًى وَرَحْمَةً
لِقَوْمٍ يُؤْمِنُونَ ﴿111﴾ ع 12 7 6

(106) వారిలో అల్లాహ్‌ను విశ్వసించేవారు చాలామంది ఉన్నారు. కాని వారు ఆయనతో పాటు ఇతరులను కూడా భాగస్వాములుగా నిలబెడుతూ ఉన్నారు. (107) దైవశిక్షకు సంబంధించిన ఏ ఆపదా వారిని చుట్టుముట్టదనీ, వారికి తెలియకుండానే వారిపైకి ప్రళయగడియ అకస్మాత్తుగా వచ్చి పడదనీ వారు నిశ్చింతగా ఉన్నారా? (108) ఇలా పలుకు : “ఇది నా మార్గం. నేను అల్లాహ్ వైపునకు పిలుస్తున్నాను. స్వయంగా నేను నా అనుచరులు ఈ మార్గాన్నే స్పష్టంగా చూస్తున్నాము, అల్లాహ్ పరిశుద్ధుడు, సాటి కల్పించేవారితో నాకు ఎటువంటి సంబంధమూ లేదు. (109) ఓ ప్రవక్తా! నీకు పూర్వం మేము పంపిన ప్రవక్తలందరూ మానవులే. పట్టణవాసులే. వారి వైపునకే మేము ‘వహీ’ని పంపుతూ వచ్చాము. వారు భూమిపై సంచరించ లేదా? వారికి ముందు గతించిన జాతుల ముగింపును వారు చూడలేదా? నిస్సందేహంగా పరలోక గృహం దైవభీతిపరులకు ఎంతో మేలైనది. ఇప్పటికీ మీరు అర్థం చేసుకోరా? (110) చివరకు దైవప్రవక్తలు నిరాశ చెందినపుడు, ప్రజలు కూడా తమకు అసత్యం చెప్పబడిందని భావించినపుడు, అకస్మాత్తుగా మా సహాయం ప్రవక్తలకు చేరింది. మా సంప్రదాయ మేమిటంటే మేము కోరిన వారిని రక్షించుకుంటాము. కాని మా శిక్షను దోషులపై పడకుండా తొలగించటం సాధ్యం కాదు.

(111) యదార్థంగా ఈ గాథల్లో బుద్ధీ, జ్ఞానం ఉన్నవారికి ఒక మంచి గుణపాఠం ఉంది. ఈ ఖుర్‌ఆన్‌లో కల్పించిన విషయాలేవీ లేవు. ఇవి ఇదివరకు వచ్చిన గ్రంథాలకు ధ్రువీకరణ, ప్రతి విషయానికి వివరణ. ఇంకా విశ్వాసులకు హితబోధ, కారుణ్యమూను.

94 – 111 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : సోదరులందరూ ఈజిప్టు నుండి కన్ఆన్ బయలుదేరినపుడు ఇక్కడ యాఖూబ్ (అ) తన ఇంటివారితో, "నాకు యూసుఫ్ సువాసన వస్తుంది, కాని మీరు దీన్ని నమ్మరు, ఇంకా నన్ను పిచ్చి పట్టిందని అంటారు" అని అన్నారు. ఆ తరువాత యహూదా యూసుఫ్ చొక్కా తెచ్చి అతని ముఖముపై వేయగానే యాఖూబ్ (అ)కు దృష్టి వచ్చేసింది. అప్పుడాయన అందరితో, "నేను మీకు చెప్పలేదా? అల్లాహ్ నుండి మీకు తెలియనివి నాకు తెలుసునని" అన్నారు. అప్పుడు సోదరులందరూ తమ తప్పులను క్షమించమని అల్లాహ్‌ను వేడుకోమని తండ్రితో విన్నవించుకున్నారు. నేను తప్పకుండా అల్లాహ్‌ను ప్రార్థిస్తానని ఆయన క్షమించేవాడు అమితంగా కరుణించేవాడనీ వాగ్దానం చేసారు యాఖూబ్ (అ). వెంటనే ప్రార్థించలేదు. ప్రార్థిస్తానని వాగ్దానం చేసారు. ఆయన ఉద్దేశ్యం రాత్రి చివరిజాము సమయంలో ప్రార్థిస్తే అల్లాహ్ తప్పకుండా స్వీకరిస్తాడు అన్నదే. ప్రార్థన, క్షమాపణకు కొన్ని ప్రత్యేక సమయములు ప్రవక్త సంప్రదాయంలో ఉన్నాయి. వాటిలో ఉదయం సమయం, ఫర్జ్ నమాజుల తర్వాత, హజ్ సమయంలో, సజ్దా స్థితిలో, అజాన్ సమయంలో, అజాన్ మరియు ఇఖామత్‌ల మధ్య, ఉపవాస వ్రతం విరామ సమయంలో దైవప్రసన్నత లభించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఆ తరువాత యాఖూబ్ (అ) కుటుంబసమేతంగా ఈజిప్టు చేరగా అక్కడ ఘనస్వాగతం లభించింది. యూసుఫ్ తన వద్ద కూర్చోబెట్టుకున్నారు. వారిని సత్కరించటం జరిగింది. యూసుఫ్ (అ) సోదరులు వినయ విధేయతలతో అతని ముందు తలలు దించుకున్నారు. అతని ముందు సాష్టాంగ ప్రణామం చేసారు. ఇది కేవలం అభివాదమేగాని, ఆరాధనగా ఎంతమాత్రం కాదు. సజ్దా యాఖూబ్ షరీఅత్‌లో ధర్మసమ్మతంగా ఉండేది. ఇస్లాం దీన్ని కూడా నిషేధించింది. ఇస్లాంలో సజ్దా కేవలం అల్లాహ్‌కు మాత్రమే. అంటే యూసుఫ్ (అ) బాల్యంలో చూసిన స్వప్నం ఇన్ని కష్టాల తరువాత ఫలించింది. అల్లాహ్ యూసుఫ్‌ని, ఆయన తల్లిదండ్రులను సింహాసనంపై కూర్చోబెట్టాడు. సోదరులు అందరూ ఆయనకు సాష్టాంగ ప్రణామం చేసారు.

101వ వాక్యం : అల్లాహ్ తన అనుగ్రహాన్ని పూర్తిచేసాడు. తల్లిదండ్రులను, సోదరులను అతని వద్దకు చేర్చాడు. ఇంకా ఆయనకు దైవదౌత్యం ప్రసాదించాడు. కలల పరమార్థాలను నేర్పాడు. ఈజిప్టు రాజ్యపీఠాన్ని అలంకరింపచేసాడు. యూసుఫ్ (అ) అల్లాహ్‌తో ఈ అనుగ్రహాలన్నీ చివరి వరకు ఉంచమని, ముస్లింగా మరణం ప్రసాదించమని, తన్ను సజ్జనుల్లో చేర్చమని ప్రార్థించారు.

ముస్నద్ అహ్మద్, బుఖారీ, ముస్లింలలో ప్రవక్త (స) ప్రవచించారని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "మీలో ఎవరూ వ్యాధుల వల్ల, కష్టాల, బాధల వలన చావును కోరుకోరాదు. ఒకవేళ అతను సజ్జనుడయితే అతనికి పుణ్యం దక్కుతుంది. చెడ్డవాడైతే అతనికి క్షమాపణ కోరే సద్బుద్ధి కలుగుతుంది." (సహీహ్ బుఖారీ – హ.నెం. 6693). అయితే "ఓ అల్లాహ్! నా జీవితం ఎప్పటి వరకు లాభదాయకంగా ఉంటే అప్పటి వరకు నన్ను సజీవంగా ఉంచు. ఒకవేళ చావు నాకు లాభదాయకం అయితే చావు ప్రసాదించు" అని ప్రార్థించవచ్చు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 5239). యాఖూబ్ (అ) మరణానంతరం ఆయన్ని కన్ఆన్‌లో ఇబ్రాహీమ్, సారహ్, ఇస్‌హాఖ్‌ల సమాధుల వల్ల ఖననం చేయడం జరిగింది. ఆ తరువాత యూసుఫ్ (అ) చాలా కాలం వరకు బ్రతికి ఉన్నారు. ఆయన 110 సంవత్సరాల వయస్సులో మరణించారు. ఆయన సంతానం ఆయన్ని పాలరాతి పెట్టెలో పెట్టి నైలునది ప్రాంతంలో ఖననం చేసారు. 400 సం॥ల తర్వాత మూసా (అ) అతని శవపేటికను అక్కడి నుండి తీసి కన్ఆన్ తీసుకొని వెళ్ళి వారి పూర్వీకుల సమాధుల వద్ద ఖననం చేసారు.

105వ వాక్యం : భూమ్యాకాశాలూ, వాటి మధ్య ఉన్న సమస్త వస్తువులూ, ఈ విశ్వానికి ఒకే ఒక్క సృష్టికర్త ఉన్నాడని, ఆయనే వీటన్నిటినీ సృష్టించాడనీ, ఆయనే తన ఇష్టం వచ్చినట్లు ఈ విశ్వాన్ని నడిపిస్తున్నాడని సాక్ష్యం ఇస్తున్నాయి. కాని ఇవి పరస్పరం ఢీ కొనడం గాని, పరస్పరం ఘర్షణగాని జరగటం లేదు. వీటిని చూసి కూడా వారు ఏమాత్రం ఆలోచించరు లేదా వాటిద్వారా తమ ప్రభువును గుర్తించరు.

106వ వాక్యం : సాటి కల్పించేవారు అల్లాహ్‌యే ఈ విశ్వానికి సృష్టికర్త అనీ, పాలకుడనీ, ఆహార ప్రదాత

అనీ నమ్ముతూ అల్లాహ్‌తో పాటు ఇతరులను కూడా ఆరాధిస్తున్నారు. ఈ విధంగా చాలామంది ముస్లిములు కూడా సాటి కల్పిస్తారు. అంటే ప్రతి యుగంలో అల్లాహ్‌యే మన ప్రభువు అని నమ్మేవారున్నారు. కానీ ఆయనే ప్రార్థనకు అర్హుడని నమ్మటానికి సిద్ధంగా లేరు. ఈనాడు సమాధులను పూజించేవారు కూడా ఈ కోవకు చెందిన వారే. వీరు సమాధుల్లో ఉన్నవారిని ఆరాధనకు అర్హులని, వారిని ప్రార్థిస్తున్నారు. ఇంకా అనేక విధాలుగా వారిని ఆరాధిస్తున్నారు. (అహ్‌సనుల్ బయాన్)

107వ వాక్యం : వీరు అల్లాహ్ శిక్ష పట్ల ఏమాత్రం భీతిచెందడం లేదా? ఈ పాపాత్ములు వారికి తెలియకుండానే వారిని అణచివేస్తాడని, అపరిచితుడని, లేదా వారిని శిక్షించవచ్చని లేదా వారిని నిద్రలోనే పట్టుకుంటాడని ఏమాత్రం భయపడటం లేదా? ఎందుకంటే వారు అల్లాహ్‌ను ఏమాత్రం అశక్తుణ్ని చేయలేరు. దీనితో పాటు మీ ప్రభువు దాసులపై అమిత దయాళువు అని, కరుణామయుడని గుర్తుంచుకోండి.

108వ వాక్యం : కారుణ్యమూర్తి (స) మానవులకూ, జిన్నులకూ ప్రవక్త. ఆయన కేవలం ఏకత్వం వైపే ఆహ్వానిస్తున్నారు. ముస్లిములమైన మనము స్పష్టమైన సాక్ష్యాధారాల ద్వారా పూర్తి నమ్మకంతో ప్రపంచానికి సత్యసందేశాన్నిస్తాము. అల్లాహ్ గొప్పతనాన్ని కొనియాడుతాము. ఇంకా అల్లాహ్‌కు సాటి ఎవరూ లేరని, అతనికి భార్యా బిడ్డలు, తల్లిదండ్రులు లేరని, ఇదేవిధంగా అతనికి సహాయకులు, సలహాదారులు ఎవరూ లేరని ప్రజలకు తెలియజేస్తాము. అల్లాహ్ గొప్పవాడు, సమస్త లోకాలకూ పాలకుడు (17:44). అల్లాహ్ పరిశుద్ధతను భూమ్యాకాశాల్లో ఉన్న సమస్త ప్రాణులు ఆయన పవిత్రతను కొనియాడుతున్నాయి. ప్రతి వస్తువు ఆయన్ను ప్రార్థిస్తుంది. కాని మీరు వాటి ప్రార్థనను గ్రహించలేరు. ఇంకా అల్లాహ్ సూక్ష్మగ్రాహి, లోపరహితుడు. (అల్ ఫజ్‌లుల్ కబీర్)

109వ వాక్యం : మక్కా అవిశ్వాసులు మానవుల మార్గదర్శకానికి దైవదూతలను అల్లాహ్ ఎందుకు పంపలేదని అనేవారు. వారిని ఖండిస్తూ అల్లాహ్ ఇలా ఆదేశించాడు : "ఓ ప్రవక్తా! నీకు ముందు మేము పంపిన ప్రవక్తలందరూ మానవులే. వహీ ద్వారా మేము వారికి ఆదేశాలు అందజేసాము. ఈ వాక్యం ఆధారంగా ఏ స్త్రీ ప్రవక్తగా పంపబడలేదని తెలుస్తుంది. ప్రవక్త (స) దైవదౌత్యాన్ని తిరస్కరిస్తున్న మక్కా అవిశ్వాసులను ఉద్దేశించి పూర్వపు జాతులు నివసించే ప్రాంతాలకు వెళ్ళి చూచి వారి గతి ఏమయిందో, వారు ప్రవక్తలను హాస్యంగా పరిగణించారు. అల్లాహ్ ధర్మాన్ని తిరస్కరించారు. అప్పుడు వారిని ఏవిధంగా నాశనం చేయటం జరిగిందో ఇంకా విశ్వాసులను ఎలా రక్షించడం జరిగిందో తెలుసుకొని గుణపాఠం ఎందుకు నేర్చుకోరు? ఆ తరువాత అల్లాహ్ (త) ఇలా ఆదేశించాడు : "ఏ విధంగా మేము విశ్వాసులను ప్రాపంచిక శిక్షల నుండి కాపాడామో అదేవిధంగా వారిని తీర్పుదినం నాడు స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాము. ప్రాపంచిక అనుగ్రహాల కంటే స్వర్గం ఎంతో ఉత్తమమైనది." (తైసీరుర్రహ్మాన్)

110వ వాక్యం : ఉర్‌వహ్ బిన్ జుబైర్ (ర) ఆయిషహ్ (ర.అన్హా)ను దీని వివరణ అడిగారు. ఇలా సమాధానం ఇవ్వబడింది – "ప్రవక్తలను కొందరు విశ్వసించి, వారిని ధృవీకరించారు. చాలాకాలం గడిచిపోయింది. వారిపై కష్టాలు, ఆపదలు రాసాగాయి. అల్లాహ్ సహాయం రావడం ఆలస్యమయింది. ప్రవక్తలు అవిశ్వాసుల పట్ల నిరాశచెందారు. విశ్వసించిన వారు కూడా తిరస్కరిస్తారని భయపడ్డారు. ఆ వెంటనే అల్లాహ్ సహాయం వచ్చేసింది." (సహీహ్ బుఖారీ – హ.నెం.3137) (తైసీరుల్ ఖుర్‌ఆన్)

111వ వాక్యం : అంటే ప్రవక్తల గాథల్లో, వారి జాతుల సంఘటనల్లో, విశ్వాసులు రక్షింపబడటంలో, తిరస్కారులు హతమార్చబడటంలో బుద్ధిమంతులకు గొప్ప గుణపాఠం ఉంది. ఈ ఖుర్‌ఆన్‌ని ఎవరూ కల్పించి తీసుకురాలేదు. ఇది అల్లాహ్ గ్రంథం. ఇది వెనుకటి గ్రంథాలన్నింటినీ ధృవీకరిస్తుంది. మంచీ చెడును, హలాల్, హరామ్‌లను, సత్యాసత్యాలను వేరుచేస్తుంది. ప్రక్షిప్తాలను ఎత్తిచూపిస్తుంది. రద్దుచేయబడిన ఆదేశాలను వివరిస్తుంది. ప్రతి విషయాన్ని స్పష్టంగా తెలుపుతుంది. ఇందులో ఆదేశాలన్నీ వివరంగా ఉన్నాయి. ఇది విశ్వాసులకు మార్గదర్శకము, కారుణ్యము. దీనివల్ల హృదయాల్లో కాంతి, వెలుగు, వాస్తవ నమ్మకాలు, నిలకడ జనిస్తాయి. ఓ అల్లాహ్! మనందరికీ ఉభయ లోకాల్లో సాఫల్యం ప్రసాదించు. ఆమీన్!